


# మన దునియా

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం

రిపోర్టర్లు కావలెను
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
మన దునియా
9490056011,9603969335

సంపుటి : 3 | సంచిక : 249 | మార్చ్ 28 శనివారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-

# హాస్టల్ భోజనంలో బల్లి విద్యార్థుల్లో ఆందోళన




బల్లితో కలుషితమైన ఆహారం...
ఆరోగ్య భద్రతపై ప్రశ్నలు

జరిమానాతో సరిపెట్టిన అధికారులు...
కఠిన చర్యలు ఎక్కడ?

హాస్టల్ భోజనంపై విద్యార్థుల ఆగ్రహం...
నిర్లక్ష్యంపై తీవ్ర విమర్శలు

## భద్రాచలంలో ఘనంగా సీతారాముల కళ్యాణం.. పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డి దంపతులు




శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని భద్రాచలంలో జరిగిన సీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ వేడుకకు సీఎం రేవంత్ రెడ్డి సతీసమేతంగా హాజరయ్యారు. సంప్రదాయం ప్రకారం స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఇదే సందర్భంగా ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న భద్రాద్రి ఆలయ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.శ్రీరామనవమి నాడు పాలకులు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించడం గోల్కొండ నవాబుల కాలం నుంచి వస్తున్న ఆనవాయితీ. ఈ సంప్రదాయాన్ని గౌరవిస్తూ సీఎం రేవంత్ రెడ్డి తన అర్ధాంగితో కలిసి స్వామివారికి వస్త్రాలు అందజేశారు. తెలంగాణ సీఎంగా బాధ్యతలు చేపట్టాక, భద్రాద్రి రాముడిపై తన భక్తిని చాటుకుంటూ ఆలయ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నారు.భద్రాచలం ఆలయాన్ని మూడు దశల్లో విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం మొత్తం రూ.586 కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందులో భాగంగా తొలి దశలో రూ.351 కోట్లతో చేపట్టనున్న పనులకు ముఖ్యమంత్రి శ్రీరామనవమి రోజునే భూమిపూజ చేసి శ్రీకారం చుట్టారు.

## మొయినాబాద్ డ్రగ్స్ కేసులో వెలుగులోకి కొత్త వ్యక్తులు.. 15కి చేరిన నిందితుల సంఖ్య!

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మొయినాబాద్ ఫామ్‌హౌస్ కాల్పులు, డ్రగ్స్ కేసు విచారణ ముందుకు సాగేకొద్దీ కొత్త కోణాలు, కీలక వ్యక్తుల పాత్రలు బయటపడుతున్నాయి. ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణలో భాగంగా ఈ కేసులో ఓ పెద్ద డ్రగ్స్ రాకెట్ నడుస్తున్నట్లు గుర్తించారు. నిందితులు వారాంతాల్లో ప్రముఖుల కోసం ప్రత్యేకంగా డ్రగ్ పార్టీలు నిర్వహిస్తున్నట్లు తేలడంతో ఈ కేసులో నిందితుల సంఖ్య



## అందుకే ఎక్సైజ్ డ్యూటీ తగ్గించాం: కేంద్ర మంత్రి నిర్మలా



**మన దునియా,న్యూఢిల్లీ:మార్చి 27**

అందుకే ఎక్సైజ్ డ్యూటీ తగ్గించాం: కేంద్ర మంత్రి నిర్మలా ధరల పెరుగుదల నుంచి వినియోగదారులకు ఉపశమనం కలిగించేందుకు పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ డ్యూటీ తగ్గించామని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. అలాగే డీజిల్ ఎగుమతులపై లీటర్‌కు 21.5, జెట్ ఫ్యూయల్ ఎగుమతులపై లీటర్‌కు 29.5 చొప్పున సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. దీని వల్ల చమురు కంపెనీలు తమ ఉత్పత్తిని అంతర్జాతీయ మార్కెట్‌కు అమ్ముకోకుండా దేశీయ అవసరాలకు ప్రాధాన్యం ఇస్తాయని ఆమె పేర్కొన్నారు.

## తెలంగాణ రాజకీయాల్లో బిగ్ ట్విస్ట్: కొత్త పార్టీపై కల్వకుంట్ల కవిత సంచలన ప్రకటన

**మన దునియా,హైదరాబాద్:మార్చి 27**

తెలంగాణ రాజకీయాల్లో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన సొంత రాజకీయ పార్టీపై బిగ్ అప్డేట్ ఇచ్చారు. శ్రీరామనవమి వేళ ఈ కీలక ప్రటకన చేశారు. వచ్చే ఏప్రిల్ 25వ తేదీన కొత్త పార్టీ పెట్టబోతున్నట్లు అధికారిక ప్రకటన చేశారు. ఆరోజే పార్టీ పేరు, జెండా ఆవిష్కరణ ఉంటుందని వెల్లడించారు. మేడ్చల్ మునీరాబాద్ గ్రామంలోని అద్వయ కన్వెషన్‌లో నిర్వహించే పార్టీ ఆవిర్భావ సభకు నాయకులు,



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## రాజకీయాలకు బ్రేక్.. ఆటల బరిలోకి తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు



నిత్యం రాజకీయాలు, ప్రజా సమస్యలతో బిజీగా ఉండే తెలంగాణ ప్రజాప్రతినిధులు ఆటల బరిలోకి దిగనున్నారు. రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కోసం 'లెజిస్లేటర్ స్పోర్ట్స్ మీట్--2026' నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల 28, 29 తేదీల్లో హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియం వేదికగా ఈ క్రీడా పోటీలు జరగనున్నాయి.ఈ విషయాన్ని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శాసనసభలో అధికారికంగా ప్రకటించారు. ఈ క్రీడల నిర్వహణ కోసం పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఛైర్మన్‌గా, క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి కో-ఛైర్మన్‌గా ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత శాసనసభ్యులకు ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం ఇదే తొలిసారి కావడం విశేషం.

రవీంద్ర భారతిలో సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటు

ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల మధ్య స్నేహపూర్వక వాతావరణం పెంపొందించడంతో పాటు రాష్ట్ర ప్రజల్లో క్రీడా స్ఫూర్తిని నింపడమే ఈ పోటీల ముఖ్య ఉద్దేశమని మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి తెలిపారు. క్రీడలతో పాటు రవీంద్ర భారతిలో సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ఘనంగా ఏర్పాటు చేయనున్నారు. ఈ పోటీల నిర్వహణ కమిటీ కన్వీనర్‌గా ఎమ్మెల్యే మకన్ సింగ్ రాజ్ ఠాకూర్‌తో పాటు మరో 13 మంది సభ్యులను నియమించారు. గురువారం నాడు కమిటీ సభ్యులు సమావేశమై ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ నెల 28న మధ్యాహ్నం 3:30 గంటలకు ఎల్బీ స్టేడియంలో క్రీడలు ప్రారంభమవుతాయని కమిటీ స్పష్టం చేసింది. అంతకుముందు మంత్రులు, స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి.. స్పీకర్‌ను కలిసి స్పోర్ట్స్ కిట్‌ను అందజేశారు.

## తమిళనాడులో సీట్ల పంపకాలపై అన్నామలై అసంతృప్తి... అధిష్ఠానానికి లేఖ!



తమిళనాడులో అన్నాడీఎంకేతో సీట్ల పంపకాలపై రాష్ట్ర బీజేపీ మాజీ అధ్యక్షుడు అన్నామలై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు! సీట్ల పంపకాల ఒప్పందంలో భాగంగా బీజేపీకి కేటాయించిన నియోజకవర్గాల పైనా ఆయన ఆందోళన వ్యక్తం చేస్తూ పార్టీ అధిష్ఠానానికి లేఖ రాసినట్లు తెలుస్తోంది.బీజేపీకి సులువుగా విజయం లభించే కినతుకడవుతో సహా పలు నియోజకవర్గాలను అన్నాడీఎంకేకు కేటాయించడంపై ఆయన అసంతృప్తిగా ఉన్నట్లు సమాచారం. అంతేకాదు, ప్రస్తుత పరిస్థితుల్లో అసెంబ్లీ ఎన్నికల్లో తాను పోటీ చేయబోనని అన్నామలై పార్టీ నాయకత్వానికి తెలియజేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.ఆయా నియోజకవర్గాల్లోని బీజేపీ కార్యకర్తలు కూడా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కినాతుకడవులో బీజేపీ కార్యకర్తలు పార్టీ కార్యాలయంవద్ద ఆందోళన చేపట్టారు. తమిళనాడు 234 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా, ఎన్డీయేలో పొత్తులో భాగంగా అన్నాడీఎంకే 169 స్థానాల్లో, బీజేపీ 27 స్థానాల్లో పోటీ చేస్తున్నాయి. కూటమిలోని ఇతర పార్టీలు పీఎంకేకు 18, ఏఎంఎంకేకు 11 సీట్లు దక్కాయి.

## ఇరాన్‌తో యుద్ధంలో మేం పూర్తిగా గెలిచాం: ట్రంప్

ఇరాన్‌తో యుద్ధంలో అమెరికా "పూర్తిగా గెలిచింది" అని, ఆ దేశ సైనిక సామర్థ్యాన్ని దాదాపు నాశనం చేశామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. అయితే, తదుపరి చర్యలకు ముందు చర్చల కోసం టెహ్రాన్‌కు 10 రోజుల గడువు ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు. ఈ మేరకు ఫాక్స్ న్యూస్ ఛానెల్‌కు ఫోన్‌లో ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.అమెరికా సైనిక చర్యలతో ఇరాన్ యుద్ధం చేసే సత్తాను కోల్పోయిందని ట్రంప్ అన్నారు. "మేం ఇప్పటికే యుద్ధం గెలిచాం. సైనికపరంగా ఇరాన్‌ను పూర్తిగా ఓడించాం" అని స్పష్టం చేశారు. ఇరాన్ నౌకాదళం, వాయుసేనను దెబ్బతీశామని, చాలా వరకు క్షిపణులను, వాటి ప్రయోగ వ్యవస్థలను, కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లను కూడా ధ్వంసం చేశామని ఆయన వివరించారు. ఇరాన్ నాయకత్వాన్ని కూడా లక్ష్యంగా చేసుకుని దాడులు చేశామని పేర్కొన్నారు.అయితే, ఇంతటి తీవ్రమైన వ్యాఖ్యలు చేసినప్పటికీ, ఇరాన్ అభ్యర్థన మేరకే తదుపరి దాడులను వాయిదా వేసినట్లు ట్రంప్ తెలిపారు. "చర్చల కోసం మరికొంత సమయం కావాలని వాళ్లు నన్ను అడిగారు. అందుకే నేను వారికి 10 రోజుల గడువు ఇచ్చాను" అని ఆయన చెప్పారు. ప్రస్తుతం చర్చలు సజావుగానే సాగుతున్నాయని కూడా పేర్కొన్నారు. ఈ చర్చల్లో ఒప్పందం కుదరకపోతే మాత్రం తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. "వారు చేయాల్సిన పని చేయకపోతే, నేను వారి పవర్ ప్లాంట్లను నాశనం చేస్తాను" అని తీవ్ర హెచ్చరిక జారీ చేశారు.ఇరాన్ వంటి శత్రు దేశాలు అణ్వాయుధాలు సంపాదించకుండా నిరోధించడమే తమ లక్ష్యమని ట్రంప్ వెల్లడించారు. "ఒక ఉన్మాది లేదా పిచ్చి సిద్ధాంతం చేతిలో అణ్వాయుధం ఉండటానికి వీల్లేదు" అని అన్నారు. అమెరికా కనుక దాడి చేయకపోయి ఉంటే, ఈపాటికి ఇరాన్ అణ్వాయుధాన్ని సంపాదించి, దానిని ఉపయోగించి కూడా ఉండేదని అభిప్రాయపడ్డారు. తన చర్యలపై వస్తున్న విమర్శలను ఆయన తోసిపుచ్చారు. ప్రపంచంలోనే తమది అత్యంత శక్తివంతమైన సైన్యమని, తమకు ఎవరూ సాటిరారని ట్రంప్ పునరుద్ఘాటించారు.

# తెలంగాణ రాజకీయాల్లో బిగ్ ట్విస్ట్: కొత్త పార్టీపై కల్వకుంట్ల కవిత సంచలన ప్రకటన

(మొదటి పేజీ తరువాయి)

కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. మార్పు కోరుకునే అభ్యుదయ వాదులు అందరూ తనతో కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. శ్రీరాముడి దయతో అందరినీ కలుపుకొని పోతామని హామీ ఇచ్చారు. తన మెట్టినిల్లు అయిన నిజామాబాద్‌లోని జాగృతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె ఈ ప్రకటన చేశారు. అనంతరం ఖిల్లా రామాలయంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.'నేను నిజామాబాద్ కోడలిని.. తెలంగాణ బిడ్డను. నిజామాబాద్ మట్టి మంచిది. నిజామాబాద్ నుంచి తీసుకునే ఆలోచన, నిర్ణయం దేశాన్ని ప్రభావితం చేస్తుంది. అందుకే తొలి ప్రకటన ఇక్కడినుంచి చేయాలని నిర్ణయించుకున్నారు. రాష్ట్రంలో బలమైన రాజకీయ శక్తి కావాలి. సర్వోదయ తెలంగాణ సాధన కోసమే కొత్త పార్టీ రావాలి. తెలంగాణ సాధించి పన్నెండేళ్లు దాటింది. నీళ్లు, నిధులు, నియామకాలు సంపూర్ణంగా సాధించుకోలేకపోయాం. ఎలాంటి పరిపాలనలో ఉన్నామో ప్రజలు ఆలోచించాలి. కొత్త రాజకీయ పార్టీ ఉండాలని బలంగా కోరుకుంటున్నాం' తమ అజెండా ఏంటనేది 25న ప్రకటిస్తా అని కవిత ప్రకటన చేశారు.

మహిళలు, యువతకు అవకాశం..

కొత్త తరం నాయకత్వానికి, మహిళా సాధికారతకు పార్టీలో పెద్దపీట వేయనున్నట్లు కవిత వెల్లడించారు. అయితే.. బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత కవిత తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనంగా మారింది. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ మరియు బీఆర్ఎస్ వర్గాల్లో ఈ కొత్త పార్టీ ప్రభావంపై ముమ్మర చర్చ సాగుతోంది. తెలంగాణ సెంటిమెంట్‌తో పాటు సాంస్కృతిక మూలాలను బలంగా విశ్వసించే కవిత, ఈ పార్టీ ద్వారా ప్రజల్లోకి ఎలా వెళ్తారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది....

# హాస్టల్ భోజనంలో బల్లి విద్యార్థుల్లో ఆందోళన

**మన దునియా,హనుమకొండ: మార్చి 27**

హనుమకొండ భీమారం ప్రాంతంలోని ఎస్‌వీఎస్ కళాశాల సమీపంలో ఉన్న శశాంక బాయ్స్ హాస్టల్‌లో భోజనంలో బల్లి కనిపించడం కలకలం రేపింది. గురువారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడంతో హాస్టల్‌లో ఉన్న విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.భోజనంలో బల్లి కనిపించిందని విద్యార్థులు నిర్వాహకులకు తెలియజేయగా, వారిని సముదాయించే ప్రయత్నం చేసినట్లు సమాచారం. అయితే విద్యార్థులు దీనిపై అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఫుడ్ ఇన్స్పెక్టర్ అక్కడికి చేరుకుని భోజనాన్ని పరిశీలించారు. అనంతరం హాస్టల్ నిర్వాహకులకు 15వేల జరిమానా విధించినట్లు తెలుస్తోంది.

**పరిశుభ్రతపై విమర్శలు**

హాస్టల్ వద్ద సరైన బోర్డు లేకపోవడం, కనీస పరిశుభ్రత పాటించకపోవడం వంటి అంశాలపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా ఈ హాస్టల్ గంజాయి విషయంలో వివాదాస్పదంగా మారిన సందర్భాలు ఉన్నట్లు సమాచారం.

**అధికారులపై ఆరోపణలు**

ఆహార భద్రతా శాఖ అధికారులు కేవలం 15వేల జరిమానాతో సరిపెట్టారని, కఠిన చర్యలు తీసుకోలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇలాంటి ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి హాస్టల్‌పై తగిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

# మొయినాబాద్ డ్రగ్స్ కేసులో వెలుగులోకి కొత్త వ్యక్తులు.. 15కి చేరిన నిందితుల సంఖ్య!

(మొదటి పేజీ తరువాయి)

15కి చేరింది.ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రోహిత్ రెడ్డితో పాటు, ఇటీవల అరెస్ట్ అయిన ప్రముఖ వైద్యుడు బాలాజీ, బాబీలోన్ పబ్ నిర్వాహకుడు అర్జున్‌రెడ్డి, ప్రియాంకరెడ్డి కలిసి ఈ వీకెండ్ పార్టీలు ఏర్పాటు చేస్తున్నట్లు సిట్ విచారణలో వెల్లడైంది. రోహిత్ రెడ్డికి గత నాలుగేళ్లుగా డ్రగ్స్ తీసుకునే అలవాటు ఉందని, అప్పటి నుంచే ఈ పార్టీలు జరుగుతున్నాయని పోలీసులు గుర్తించారు. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌తో పాటు జూబ్లీహిల్స్‌లో కూడా ఈ పార్టీలు నిర్వహించినట్లు ప్రాథమిక ఆధారాలు లభించాయి. అంతేకాకుండా, డాక్టర్ బాలాజీకి గోవాలోని డ్రగ్స్ మాఫియాతో సంబంధాలున్నాయని తేలడం కేసులో మరో కీలక పరిణామం. కొన్నిసార్లు రోహిత్ రెడ్డి డ్రైవర్ శరత్ కూడా ఈ పార్టీలకు డ్రగ్స్ సరఫరా చేసినట్లు దర్యాప్తులో తేలింది.మరోవైపు, ఈ కేసులో ప్రధాన నిందితులైన రోహిత్ రెడ్డి, నమిత్ శర్మ, రితీశ్ రెడ్డిల మూడు రోజుల పోలీస్ కస్టడీ గురువారంతో ముగిసింది. వారిని రాజేంద్రనగర్‌లోని 12వ మెట్రోపాలిటన్ కోర్టులో హాజరుపరిచిన సిట్ అధికారులు, విచారణలో మరిన్ని అంశాలు రాబట్టాల్సి ఉందని, మరో ఐదు రోజులు కస్టడీ పొడిగించాలని పిటిషన్ దాఖలు చేశారు. అయితే, కస్టడీ పొడిగింపునకు న్యాయమూర్తి నిరాకరించారు. నిందితులకు ఏప్రిల్ 8 వరకు జ్యుడిషియల్ రిమాండ్ పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేయడంతో వారిని తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలించారు.ఈ కేసులో ఇప్పటికే డ్రగ్స్ సరఫరాదారులు అభిషేక్ సింగ్, రాకేష్ వర్మతో పాటు మరికొందరి పేర్లు బయటకు వచ్చాయి. సిట్ దర్యాప్తులో మరికొందరు ప్రముఖుల పేర్లు కూడా వెలుగులోకి వస్తున్నాయని, త్వరలోనే వారిని కూడా అదుపులోకి తీసుకుంటామని పోలీసు వర్గాలు చెబుతున్నాయి.

# తీన్మార్ మల్లన్న కీలక నిర్ణయం.. పాదయాత్ర చేపడుతున్నట్టు ప్రకటన

తెలంగాణ రాజకీయాల్లో సంచలనాలకు కేంద్ర బిందువైన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కీలక ప్రకటన చేశారు. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాదయాత్ర చేపడుతున్నట్టు ప్రకటించారు. తీన్మార్ మల్లన్న నేతృత్వంలోని 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' (రాజ్యా) ఈ యాత్రను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. కేవలం ఒక నిరసనగా కాకుండా, బీసీలకు, వెనుకబడిన తరగతులకు రాజకీయ అధికారం దక్కాలనే ప్రధాన అజెండాతో ఈ యాత్ర సాగనుంది. గ్రామగ్రామాన పర్యటించి బీసీల సమస్యలను తెలుసుకోవడమే కాకుండా, రాజకీయ సాధికారతకు అవసరమైన మద్దతను కూడగట్టడమే లక్ష్యంగా పాదయాత్ర కొనసాగనుంది. జూన్ 2న ప్రారంభం కానున్న ఈ సుదీర్ఘ పాదయాత్రకు సంబంధించి ఇప్పటికే రూట్ మ్యాప్ సిద్ధమైంది. ఏ జిల్లా నుంచి యాత్ర మొదలవుతుంది, ఏయే దశల్లో ఎన్ని కిలోమీటర్లు సాగుతుంది అనే పూర్తి వివరాలు త్వరలోనే అధికారికంగా వెల్లడి కానున్నాయి.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# యువత ధార్మిక విలువలు ఆచరించాలి





**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**శ్రీరాముని మహిమాన్విత శోభయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**మన దునియా,షాద్ నగర్:మార్చి 27**

హిందువాహిని షాద్ నగర్ ఆధ్వర్యంలో పట్టణంలో భక్తి వైభవంగా నిర్వహిస్తున్న శ్రీరామ శోభ యాత్రలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన శోభయాత్రలో పాల్గొని శ్రీరామునికి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. భక్తుల నడుమ సాగిన ఈ శోభయాత్ర ఆధ్యాత్మిక ఉత్సాహంతో నిండిపోయింది. జై శ్రీరామ్ నినాదాలతో పట్టణం మార్మోగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే ఇలాంటి కార్యక్రమాలు తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. యువత ధార్మిక విలువలను ఆచరించాలని, సమాజంలో సానుకూల వాతావరణం నెలకొల్పడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఈ శోభాయాత్రలో విహెచ్పీ నాయకులు బండారి రమేష్, పట్టణ కౌన్సిలర్లు వసంత శ్రీనివాస్, శారద శేఖర్, అనిత రఘునాథ్ యాదవ్, పిన్నమోని గోపాల్, ఎస్పీ శివ, మాజీ కౌన్సిలర్లు కానుగు అనంతయ్య, వెంకట్రాం రెడ్డి, నంద కిషోర్, మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు నక్కల వెంకటేష్ గౌడ్, రవి యాదవ్, జంగరాజ్, గుండు అశోక్, చెర్క శివ, నడికూడ అశోక్, రాఘవేందర్ గౌడ్, కావలి అశోక్, పిట్టల మల్లేష్, సందీప్ సింగ్, పాండు, సిద్దు యాదవ్, అద్నాన్, కమలేష్ యాదవ్, హనుమంతు, శ్రీకాంత్, రాజశేఖర్, సంజు నాయక్, నందిగామ శ్రీను తదితరులు, హిందువాహిని సభ్యులు, పట్టణ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# జన్నారంను అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పాటు చేయాలి






**ఏప్రిల్ 6న చలో మంచిర్యాల**

**ఖానాపూర్ ఆర్సి మన దునియా (ప్రతినిధి శరత్ )మార్చి: 27.**

మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో గల ప్రెస్ క్లబ్ లో వివిధ పార్టీలు ప్రజా సంఘాలు సామాజిక వేత్తలు మేధావులతో కలిసి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది రౌండ్ టేబుల్ సమావేశంలో ముందుగా జన్నారం అసెంబ్లీ నియోజకవర్గ సాధన కమిటీ అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్ జన్నారం అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పాటు చేస్తే ఇక్కడి ప్రజలకు వ్యాపారస్తులకు విద్యార్థి యువకులకు అభివృద్ధి ఏ విధంగా చెందుతుంది అనేక అంశాలపై మాట్లాడినారు అదేవిధంగా రిటైడ్ ఉద్యోగులు జన్నారం డెవలప్ మెంట్ అధ్యక్షులు శ్రీరాముల కొండయ్య మాట్లాడుతూ టైగర్ జోన్ ఏర్పడక ముందు తరువాత జన్నారం మండల ప్రజల పరిస్థితులు ఏ విధంగా ఉందో పూర్తిగా వివరించారు.వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కనికారం అశోక్ అసెంబ్లీ నియోజకవర్గం కావాలంటే ప్రతి ఒక్కరు ఉద్యమాలలో పాల్గొనాలని కోరారు లేకుంటే భవిష్యత్ లో జన్నారమే కనుమరుగయే పరిస్తితి ఉందన్నారు.అదేవిధంగా సర్పంచుల పోరం మండల ప్రధాన కార్యదర్శి పవార్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులందరం ఉద్యమాలలో పాల్గొంటామని గ్రామ పంచాయతీలలో తీర్మానాలు చేస్తామని ప్రత్యేక్షంగా ఉద్యమాలలో పాల్గొంటామని అన్నారు వడ్డెర సంఘం మండల అధ్యక్షులు బొంతల లక్ష్మణ్ మాట్లాడుతు టైగర్ జోన్ ఏర్పడి మా వృత్తినే దెబ్బ తీసిందని పనులు లేక పస్తులు ఉండే పరిస్తితి వచ్చిందని అన్నారు మ్యాదారి సంఘం మండల కార్యదర్శి కోడిజుట్టు రాజన్న మాట్లాడుతు మా కులం వెదురు బొంగు పై అడవి ఉత్పతులపై ఆధారపడి జీవిస్తే అసలు వృత్తే కనుమరుగు అయే పరిస్తితి ఉందని అన్నారు సీపీఎం మండల కార్యదర్శి కొండగుర్ల లింగన్న మాట్లాడుతు ఏది ఏమైన ఉద్యమాల ద్వారానే అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పడుతుందని అన్నారు.ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్లా మాట్లాడుతు టైగర్ జోన్ పేరుతో అడవిని నమ్ముకొని ఉన్న ఆదివాసులదర్ని అడవి నుండి తరుముతున్నారని కనీసం వారికి జీవనోపాధి లేకుండ పోయిందని అన్నారు మహిళా సంఘం నాయకురాలు జయ మాట్లాడుతూ పోరాటంలో మహిళలను అందర్నీ దించుతామని అన్నారు.సామాజిక కార్యకర్తలు కొండపల్లి మహేష్ మామిడి విజయ్ రిటైడ్ ఉద్యోగుల సంఘం మండల ఉపాధ్యక్షులు కూకటికారి బుచ్చన్న మాట్లాడుతు రిటైడ్ ఉద్యోగులందరు ఈ పోరాటంలో పాల్గొంటామని అన్నారు సీఐటీయూ నాయకులు దాసండ్ల రాజన్న అంబటి లక్ష్మణ్ సయ్యద్ రిజ్వాన్ తదితరులు పాల్గొని వారి వారి అభిప్రాయాలు చెప్పుతూ ఉద్యమాలు చేయాలని అందులో ముందు ఉంటామని చెప్పినారు.అదేవిధంగా ఏప్రిల్ మొదటి వారంలో జన్నారం మండలంలో ఉన్న ప్రజా ప్రతినిధులతో సమావేశం ఉంటుందని సాధన కమిటీ అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్ అన్నారు.ఏప్రిల్ 6న పెద్ద ఎత్తున అన్ని వర్గాల ప్రజలు కలిసి రావాలని కోరారు మరియు జన్నారం మండల ప్రజలు ప్రతి ఒక్కరు స్మార్ట్ పోన్ లలో పేస్ బుక్ ట్విట్టర్ వాట్సఫ్ ఇన్స్టాగ్రామ్ స్టేటస్ లో జన్నారం ను అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పాటు చేయాలని అందరు పెట్టుకోవాలని గవ్వల శ్రీకాంత్ కోరారు.

## ఈరోజు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క నీ మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య

**మన దునియా, వాజేడు: మార్చి 27**


భద్రాచలంలో ప్రభుత్వ అభివృద్ధి పనులకు మంజూరు చేసిన నిధుల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా భద్రాచలం పరిసర ప్రాంతం ఐదు గ్రామపంచాయతీలను ఆంధ్ర ప్రాంతం నుండి తెలంగాణ ప్రాంతానికి కలుపుటకు తక్షణ చర్యలు తీసుకోవాలని విన్నవించారు దీనివల్ల ఈ ప్రాంతం సమగ్ర అభివృద్ధి సాధించే అవకాశం ఉందని వివరించడం జరిగింది .అలాగే అంతర్గత మౌలిక సదుపాయాలు అభివృద్ధి భాగంగా భద్రాచలం నుండి వాజేడు వరకు ఉన్న రహదారిని వెంటనే మరమ్మతులు చేయాలని ఇదే సందర్భంగా స్థానిక రాజకీయ పరిస్థితులపై కూడా సవివరంగా చర్చించడం జరిగింది అదేవిధంగా భద్రాచల రామున్ని తలంబ్రాలు పట్టు వస్త్రాలతో దర్శించుకున్నందుకు భద్రాచలం ప్రజలు వర్షం వ్యక్తం చేస్తున్నారు



# భూపాలపల్లి కలెక్టరేట్‌లో ఉద్రిక్తత

**కాంట్రాక్టర్‌పై అధికారి దాడి.. కేసు నమోదు**

**మన దునియా,భూపాలపల్లి, మార్చి 27:**



భూపాలపల్లి కలెక్టరేట్‌లో ఒక అధికారి దురుసు ప్రవర్తన వివాదాస్పదంగా మారింది. బిల్లులు చెల్లించాలని కోరిన కాంట్రాక్టర్‌పై దాడి చేసిన ఘటన జిల్లాలో కలకలం రేపింది.వివరాల ప్రకారం, కలెక్టరేట్‌లో పనిచేస్తున్న ఎపిఎఓ ఫణి భూషణ కశ్యప్‌పై కాంట్రాక్టర్ వీరేందర్ ఆరోపణలు చేశారు. తనకు సంబంధించిన బిల్లులు క్లియర్ చేయాలని అడిగిన సందర్భంలో అధికారి అసభ్య పదజాలంతో దూషించడమే కాకుండా, టేబుల్‌పై ఉన్న వస్తువులతో దాడి చేసినట్లు తెలిపారు. ఈ ఘటనలో వీరేందర్ ముఖంపై గాయాలు అయినట్లు సమాచారం.దీనిపై బాధితుడు భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఇదిలా ఉండగా, బిల్లులు క్లియర్ చేయడంలో వేధింపులు చేస్తున్నారని గతంలోనే ఎపిఎఓపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు వీరేందర్ పేర్కొన్నారు. అదే విషయాన్ని మనసులో పెట్టుకుని ప్రస్తుత బిల్లులను కూడా విడుదల చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.ఈ ఘటనతో కలెక్టరేట్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా, కాంట్రాక్టర్లలో ఆగ్రహం వ్యక్తమవుతోంది. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# భీంపల్లి గ్రామం ఆధ్యాత్మిక ఆనందం,

**శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా, కన్నులపండువగా నిర్వహించబడింది.**



**మన దునియా ప్రతినిధి బచ్చల శ్రీకాంత్. కమలాపూర్**



గ్రామమంతా పండుగ వాతావరణంలో మునిగిపోగా, భక్తి, సంస్కృతి, సంప్రదాయాల సమ్మేళనం ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. మహిళల కోలాటాలు ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంప్రదాయ దుస్తుల్లో మహిళలు సమూహంగా కోలాటం ఆడుతూ భక్తి గీతాలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత ఉత్కంఠభరితంగా మార్చారు. దేవతల ఎదురుకోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడగా, భక్తులు హర్షధ్వానాలతో పాల్గొని వేడుకకు మరింత ఉత్సాహాన్ని తెచ్చారు.దేవస్థాన కమిటీ, గ్రామ ప్రజలు, గ్రామ పంచాయతీ పాలకవర్గం సమన్వయంతో ఈ మహోత్సవం విజయవంతంగా నిర్వహించబడింది. ఆలయం చుట్టూ రంగురంగుల విద్యుద్దీపాలు, పూలతోరణాలు, సంప్రదాయ అలంకరణలు ఏర్పాటు చేసి పండుగ శోభను రెట్టింపు చేశారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ ఉత్సాహంగా పాల్గొని ఈ వేడుకను మరింత వైభవంగా తీర్చిదిద్దారు.భగవంతుని కళ్యాణాన్ని తమ స్వగ్రామంలో ప్రత్యక్షంగా చూసే అవకాశం దక్కడం తమ అదృష్టంగా భావిస్తున్నామని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ సాంప్రదాయాన్ని ఇంత ఘనంగా జరుపుకోవడం గర్వకారణమని వారు పేర్కొన్నారు.కార్యక్రమం అనంతరం గ్రామ ప్రజలందరికీ అన్నప్రసాద వితరణ ఘనంగా నిర్వహించబడింది. వేలాది మంది భక్తులు భీంపల్లి రామాలయానికి పోటెత్తి దర్శనం చేసుకుని ప్రసాదం స్వీకరించారు. మొత్తం మీద ఈ సీతారాముల కళ్యాణం భీంపల్లి గ్రామ చరిత్రలో మరపురాని ఆధ్యాత్మిక వేడుకగా నిలిచింది.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## అమెరికా ఇజ్రాయెల్ ఆధిపత్య యుద్ధాన్ని ప్రతీ ఒక్కరూ ఖండించాలి

**సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్**



**ములుగు జిల్లా మార్చి 27 మన దునియా**



ములుగు జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో సిపిఐ మండల కార్యదర్శి ముత్యాల రాజు అధ్యక్షతన జరిగిన సిపిఐ జోనల్ కమిటీ సమావేశంలో పాల్గొన్న సిపిఐ జిల్లా సహయ కార్యదర్శి జంపాల రవీందర్ జిల్లా కార్యవర్గ సభ్యులు యండి అంజధ్ పాష మాట్లాడుతూ ఈరోజు ఆదిపత్య యుద్ధం వల్ల ప్రపంచ దేశాలు ఆర్థికంగా మరియు మౌలిక వసతులు గ్యాస్ పెట్రోల్ డీజిల్ కొరత కూడా ఏర్పడుతుంది ధరలు కూడా పెరుగుతున్నాయి యుద్ధం వల్ల లాభం ఎవరికీ లాబం అన్నారు వెంటనే యుద్ధం అపాలన్నారు అలాగే ములుగు ప్రాంతంలో నీటి వసతికి రామప్ప నుండి కాలువల ద్వారా సాగు నీరు అందించాలని అందుకు మంత్రి సీతక్క గారు అంకిత భావంతో చిత్త శుద్ధితో క్రుషి చేయాలని కోరారు అలాగే ములుగు జిల్లా కేంద్రంతో పాటుగా జిల్లా అంతటా కోతుల బాధలనుండి విముక్తి కల్పించాలని డిమాండ్ చేసారు అలాగే ఇందిరమ్మ ఇండ్ల కు సంబందించిన లీస్ట్ ఒకటి మంత్రి కి అందచేయడం జరిగినది వెంటనే అమలు చేయాలని అలాగే పోరాటాల పార్టీకి ప్రజలు వ్యాపారులు ఉధ్యోగులు కార్మికులు ఆర్ధకంగా హార్ధికంగా సహకరించాలని విజ్ఞప్తి చేసారు ఈ సమావేశంలో పాల్గొన్నవారు సిపిఐ జిల్లా సమితి సభ్యులు బండి నర్సయ్య ఇంజం కొమురయ్య జక్కుల అయిలయ్య మాతంగి శ్యాంశుందర్ బోడ రమేష్ నటరాజ్ వట్టం సమ్మయ్య బుడిమె సదయ్య వాసం రమేష్ మద్రి స్వామి భుఖ్య పరంసింగ్

## అనవసరంగా గ్యాస్ సిలిండర్లు బుక్ చేయవద్దు


**పల్నాడు జిల్లా పౌర సరఫరాల అధికారి**

**మన దునియా,నరసరావుపేట: మార్చి 27**

నరసరావుపేట: ప్రస్తుత అంతర్జాతీయ పరిణామాలు, ముఖ్యంగా అమెరికా, ఇజ్రాయిల్ మరియు ఇరాన్ మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణం కారణంగా గ్యాస్ సరఫరాపై ప్రభావం పడే అవకాశం ఉన్న నేపథ్యంలో, పల్నాడు జిల్లా పౌర సరఫరాల అధికారి వినియోగదారులకు కీలక సూచనలు చేశారు. జిల్లాలోని గృహ అవసరాల వినియోగదారులు ఆందోళన చెందవద్దని, సిలిండర్ నమోదు చేసుకున్న వారికి 3 నుండి 8 రోజుల లోపు డెలివరీ అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వినియోగదారులు అవసరం మేరకు మాత్రమే సిలిండర్లను బుక్ చేసుకోవాలని, కింది నిబంధనలను పాటించాలని ఒక సిలిండర్ తీసుకున్న 25 రోజుల తర్వాత మాత్రమే తదుపరి బుకింగ్‌కు అవకాశం ఉంటుంది.సిలిండర్ తీసుకున్న 45 రోజుల కాలవ్యవధి దాటిన తర్వాతే మరో సిలిండర్ బుక్ చేసుకోవాలి.

**అక్రమ విక్రయాలపై కఠిన చర్యలు**

గ్యాస్ ఏజెన్సీల డెలివరీ బాయ్స్ ఎవరైనా సిలిండర్లను బ్లాక్ మార్కెట్‌లో ఎక్కువ ధరలకు విక్రయించినా, లేదా గృహ అవసరాల సిలిండర్ల నుండి కమర్షియల్ సిలిండర్లలోకి గ్యాస్‌ను రీ-ఫిల్లింగ్ చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇటువంటి అక్రమాలు గమనిస్తే వెంటనే జిల్లా కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్: 08647-252999 కు ఫిర్యాదు చేయాలని కోరారు. జిల్లాలో కమర్షియల్ సిలిండర్ల సరఫరాను కూడా మెరుగుపరిచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, కావున వ్యాపార సంస్థలు గృహ అవసరాల కోసం కేటాయించిన డొమెస్టిక్ సిలిండర్లను వాడకూడదని అధికారి ఇందుమూలంగా తెలియజేశార్ను



# అంగరంగ వైభవంగా శ్రీరాముని కళ్యాణం చంద్రుపట్ల గ్రామంలో







**మన దునియా, వాజేడు: మార్చి 26**

చంద్రుపట్లలో శ్రీరాముని కళ్యాణం మహా వైభవంగా జరిగింది పంటలు బాగా పండాలని గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని రాముని కళ్యాణానికి భక్తిశ్రద్ధలతో వచ్చి అయ్యగారు చదువుతున్న మంత్రోపదేశాలు భక్తిశ్రద్ధలతో వింటూ సీతమ్మ వారి మంగళ సూత్రాలు ప్రజలకు అన్ని వైపుల తిరుగుతూ చూయించుతూ ప్రజలందరూ భక్తి తో అమ్మవారి యొక్క మంగళసూత్ర మూలను చేతులతో కళ్ళు కు నమస్కారం చేసుకున్నారు తదుపరి సాయంత్రం దొంగల దొప్పుకార్యక్రమం తో ముగించుకుని సీతారామచంద్రస్వామి వారిని గుడి గుడిలోనికి తీసుకువెళ్లినారు

# కళ్యాణం కమనీయం-సీతారాముల కళ్యాణం..





**అయోధ్య, భద్రాచల, ఇల్లంతకుంట సీతరాముల కళ్యాణం**

**అపర భద్రద్రిగా పేరు గాయించిన, వేళ,వేలాది మంది రామ నామం, భక్తి శ్రేదాలతో కిట కిట లాడిన దేవస్థానం**

**రామనామ స్మరణతో మారుమ్రోగిన ఇల్లందకుంట..**

**అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణ వేడుక.**

**మన దునియా ప్రతినిధి, బచ్చల శ్రీకాంత్, కమలపూర్**

ప్రభుత్వం తరుపున పట్టు వస్రాలు,ముత్యాల తలంబ్రాలు సమర్పించిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,జిల్లా కలెక్టర్, కరీంనగర్ సిపి,కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం. ప్రతి ఏటా భక్తులకు అన్నదానం చేస్తున్న జమ్మికుంట రైస్,కాటన్ మిల్లర్లను అభినందించిన మంత్రి పొన్నం,ఇంచార్జి ప్రణవ్.అపర భద్రాద్రిగా పేరు గాంచిన ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో జరిగే శ్రీ రామ నవమి వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని ఆ రాముడి దయవల్ల ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలనీ కోరుకుంటున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.శుక్రవారం నాడు శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకల్లో పాల్గొని ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టువస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా,సిపి గౌస్ ఆలం,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తో కలిసి పాల్గొని అందజేశారు.అంతకు ముందు స్థానిక కాంగ్రెస్ నాయకులు మంత్రి పొన్నంకు ఘన స్వాగతం పలికారు.కళ్యాణం ఆద్యంతం రామనామ స్మరణతో కమనీయంగా



జరిగింది.అనంతరం ఆలయ ఆవరణలో పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం భక్తులకు ఉచిత మజ్జిగ పంపిణీనీ కార్యక్రమాన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని కళ్యాణానికి వచ్చే భక్తులు ఇబ్బందులు కలగకుండా ప్రతి ఏటా ఈ కార్యక్రమాన్ని అందిస్తున్నామని తెలిపారు.కళ్యాణానికి వచ్చిన భక్తులకు జమ్మికుంట రైస్,కాటన్ మిల్లర్లు ప్రతి సంవత్సరం ఉచిత అన్నదానం ఏర్పాటు చేయడం పట్ల మిల్లర్లను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్,ఇల్లందుకుంట ఆలయ చైర్మెన్ ఇంగిలి రామారావు,డైరెక్టర్లు,హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,కౌన్సిలర్లు,జమ్మికుంట కౌన్సిలర్లు,జమ్మికుంట, కమలాపూర్, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్,డైరెక్టర్లు,వివిధ గ్రామాల సర్పంచులు,మండల అధ్యక్షులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రేమించి పెళ్ళి చేసుకున్న నా భార్యను ఓ సీఐ దూరం చేశాడు..

**ఇదేమని అడిగితే అక్రమ కేసులు బనాయిస్తామని సీఐ బెదిరింపులు**

**నా భార్యను నాకు అప్పగించి, సీఐపై చర్యలు తీసుకోవాలి**


**ఓ యువకుడు అన్నమయ్య జిల్లా ఎస్పీకి ఫిర్యాదు**

**ప్రియురాలిని సంక్షేమ గృహానికి తరలించి.. సీఐపై విచారణ చేపట్టండి..**

**అడిషనల్ ఎస్పీ ఆదేసించిన జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి**

**మన దునియా,మదనపల్లె:మార్చి 27**

మదనపల్లె : ఏడేళ్ళుగా ప్రేమించుకున్నాం. పెద్దలను ఎదిరించి పెళ్ళి చేసుకున్నాం. అమ్మాయి వర్గం మిస్సింగ్ అంటూ బి.కొత్తకోట పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారంరోజుల తర్వాత అనగా బుధవారం రాత్రి ఇరువురు కలసి బి.కొత్తకోట పోలీస్‌స్టేషన్ సీఐ వద్దకు వెళ్ళడం జరిగింది. ఇరువర్గాలతో ఏలాంటి విచారణ చేయకుండా.. నా భార్య హారికను సీఐ వారి తల్లిదండ్రులు అప్పగించి.. వెంటపెట్టి పంపించేశారు. ఇదేమని అడిగితే.. ఎక్కువ మాట్లాడితే కేసులు బుక్ చేసి జైల్లో పెడుతానంటూ బి.కొత్తకోట సీఐ దౌర్జన్యం, బెదిరింపులకు గురిచేశారు. నా భార్యను నాకు అప్పగించాలని అడిగితే.. పట్టించుకోకుండా పోలీస్ స్టేషన్ నుంచీ బయటకు పంపించేశారని.. బాధితుడు గురువారం అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.



మన దునియా
RNI Number
మన అక్షరం - మన ప్రపంచం
మార్చ్ । శనివారం । 28 । 2026



# దేవాదుల పంపు హౌస్ ను పరిశీలించిన జల శక్తి మంత్రిత్వ శాఖ కార్యదర్శి కాంతారావు





**మన దునియా,హనుమకొండ:27 మార్చి 2026**

హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం దేవన్నపేట శివారులోని దేవాదుల పంప్ హౌస్ తోపాటు ధర్మసాగర్ లోని రిజర్వాయర్, సౌత్ మెయిన్ కెనాల్ ను కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ కార్యదర్శి వి ఎల్ కాంతారావు శుక్రవారం సందర్శించారు. దేవన్నపేట పంప్ హౌస్, ధర్మసాగర్ సౌత్ మెయిన్ కెనాల్ వివరాలను అధికారులు కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ కార్యదర్శి కి వివరించారు. ప్రాజెక్టుకు సంబంధించిన భూ సేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ కార్యదర్శి వి ఎల్ కాంతారావు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్ అండ్ అర్ కమిషనర్ శివకుమార్ నాయుడు, కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ సీనియర్ జాయింట్ కమిషనర్ కుల్దీప్ సింగ్, సిడబ్ల్యుసి డైరెక్టర్ శ్రీనివాస్, హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, ఇఎన్సీ జనరల్ రమేష్ బాబు, చీఫ్ ఇంజనీర్ సుధీర్, ఇరిగేషన్ ఎస్ ఈ రాం ప్రసాద్, ఈఈలు సీతారాం,మంగీలాల్, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, జిల్లా సాగునీటిపారుదల శాఖ అధికారి రామ్మోహన్, మెగా ప్రాజెక్టు మేనేజర్ తిరుపతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అత్యంత దారుణంగా భయంకరంగా స్మశాన వాటిక





**వర్ధన్నపేట పట్టణంలో స్మశానవాటిక పరిస్థితి**

**మన దునియా,వరంగల్:మార్చి 27**

వర్ధన్నపేట పట్టణంలో స్మశాన వాటిక అత్యంత దారుణంగా తయారయింది చనిపోయిన వారిని సైతం భయభ్రాంతులకు గురి చేసే విధంగా ఉన్నాయి స్మశాన వాటిక ప్రస్తుతం పూర్తిగా అంధకారంలో ఉంది. అక్కడ సరైన లైటింగ్ లేకపోవడం వల్ల రాత్రి సమయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా భద్రతా సౌకర్యాలు లేకపోవడం వల్ల భయం, అసౌకర్యం నెలకొంటున్నాయి. ఇది ప్రజల భావోద్వేగాలకు సంబంధించిన ప్రదేశం నిర్లక్ష్యం చేయడమనేది మనిషి చివరి ప్రయాణం విస్మరించడమే పాలక ప్రభుత్వాలు స్మశానాలను అభివృద్ధి చేయవలసిన బాధ్యతను గుర్తుతెరిగి యుద్ధ ప్రాతిపదికన వర్ధన్నపేట పట్టణ స్మశాన వాటికను అభివృద్ధి చేసి కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీ కనీసం 99 రోజుల ప్రభుత్వ ప్రణాళికలో ఈ కార్యక్రమాన్ని పెట్టుకొని పూర్తి చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.స్మశాన వాటికలు గత ప్రభుత్వ హయాంలో కొంత మెరుగుపరిచేందుకు వీలు కల్పించినటువంటి పరిస్థితులు ఉండేవి. ముళ్ళ చెట్లు లేకుండా చేయడం పరిశుభ్రమైన వాతావరణం స్నానపు గదులు నీటి సౌకర్యాలు బట్టలు మార్చుకునేందుకు గదులు కిరాయి ఉండేవారికి భౌతికకాయాన్ని వేసుకునేందుకు అవకాశాలు కల్పించేలా స్మశానవాటికల్లో ఏర్పాట్లు చేయాలి అప్పుడే మనిషి చివరి ప్రయాణానికి సమాజం ఇచ్చే విలువ స్థానిక శాసనసభ్యులు మున్సిపల్ చైర్మన్ జిల్లా కలెక్టర్ సరైన చర్యలు తీసుకొని పట్టణ స్మశాన వాటికను అభివృద్ధి చేయాలని వర్ధన్నపేట ప్రజలు కోరుతున్నారు.

# కనుల పండుగగా రాములోరి పెళ్లి





**తిలకించేందుకు భారీగా హాజరైన భక్త జనం**

**మన దునియా,వరంగల్:మార్చి 27**

వరంగల్ నగరంలో గల 42వ డివిజన్ రంగశాయిపేటలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం లో శుక్రవారం వద్దిరాజు శ్యాంసుందర్రావు నివాసంలో సీతారాముల ఎదుర్కోళ్ల కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ సీతా రాముల కళ్యాణం మహోత్సవం ఆలయంలో అంగరంగ వైభవంగా జరిగింది నగరంలో గల రంగశాయిపేటలోని శ్రీ సీతారామచంద్రస్వామీ ఆలయం లో ఉరుసు కరీమాబాద్ నాయుడు పెట్రోల్ బంక్ నక్కలపల్లి మామ్నూర్ తిమ్మాపూర్ పింఛన్పూర్ లక్ష్మీపురం నలుమూలల నుంచి భారీ సంఖ్యలో హాజరై కళ్యాణాన్ని తిలకించారు. భక్తులు తాము కోరుకున్న కోరికలు తీరాలని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటుచేసిన స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి స్థానిక 42 వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందనా పూర్ణ చందర్ మాజీ కార్పొరేటర్ కెడల పద్మ జనార్ధన్ కొంతం తార మోహన్ ఆలయ ఫౌండ్రీ ట్రస్ట్ చైర్మన్ పులిగిల్ల వెంకట రామ నరసింహ శాస్త్రి స్థల దాతలు వద్దిరాజు శ్యాంసుందర్రావు బ్రదర్స్ ఆలయ ధర్మకర్తలు ఆవునూరి కుమార్ వద్దిరాజ్ శ్రీనివాసరావు విలాసాగరం శ్రీనివాస్ చిన్న సోమ అనిల్ బొల్లెపల్లి సరిత ఆలయ ప్రధాన అర్చకులు తిరుమల శ్రీధరాచార్యులు. మండల నారసింహరాములు,తదితరులు పాల్గొన్నారు

# ఉచిత వైద్య శిబిరాలు, పరీక్షల పేరిట ప్రజలకు కుచ్చు టోపీ

## అవసరం ఉన్నా లేకున్నా ప్రజలను బలవంతంగా వైద్యం వైపు గుంజుతున్న ఉచితాలు

**మన దునియా,వరంగల్:మార్చి 27**




పేదవారి రోగాలను ఆసరా చేసుకుని చిత్రాతి చిత్రంగా మోసగిస్తున్న విద్యావంతులైన వైద్యులు. పేద వారి అజ్ఞానాన్ని ఆసరా చేసుకుని ఉచిత వైద్య శిబిరాల పేరిట ఉచిత పరీక్షల పేరిట తూతూ మంత్రంగా పరీక్షలు నిర్వహిస్తూ ఏమాత్రం శాస్త్రీయత లేని వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ప్రజల్లో ఉచితాలకు ఉన్న ఆశను క్యాష్ చేసుకుంటున్నాయి కార్పొరేట్ దవాఖానాలు.

శాస్త్రీయత లేని పరీక్షలు

ఇటీవల లేబర్ కార్డు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం ద్వారా పరీక్షలు నిర్వహిస్తామంటూ వస్తున్న వివిధ కార్పొరేట్ దావాఖానాలు ఒక కూడలిలో కేంద్రం ఏర్పాటు చేసుకొని చరవాణి ద్వారా లబ్ధిదారులకు సమాచారం అందించి రావలసిందిగా కోరుతూ ఏం పరీక్షలు నిర్వహిస్తున్నారు ఏ రకమైన శాస్త్రీయత ద్వారా వారు వైద్యం చేస్తున్నారో అర్థం కాని పరిస్థితిలో పేద ప్రజలు ఉచితమే కాబట్టి పరీక్షలు చేయించుకొని మరల వారం పది రోజుల తర్వాత వారిచ్చేటువంటి రిపోర్టు తీసుకుంటున్నారు. వారు ఉపయోగిస్తున్న పరీక్ష యంత్రాలు ఎంత మాత్రం శాస్త్రీయత లేనివిగా కనిపిస్తున్నాయి. జబ్బు ఉన్న వాళ్లకు లేనట్లుగా జబ్బు లేని వారికి ఉన్నట్లుగా సూచిస్తూ చేయాలి కాబట్టి చేస్తున్నాము అనే విధంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు.




ఫ్రీ అంటూ ఆకర్షణ, నమ్మి వస్తే దోపిడి

వరంగల్ మహానగరంలోని అనేక కార్పొరేట్ దవాఖానాలు ఉదయాన్నే వాకింగ్ చేసే మైదానాల వద్ద ఒక కేంద్రం ఏర్పాటు చేసుకొని ఉచిత వైద్య శిబిరం అని ఉచిత పరీక్షల కేంద్రం అని తాత్కాలిక బోర్డులు ఏర్పాటు చేసుకొని అక్కడికి వచ్చేటువంటి వాకర్స్ను అలాగే స్థానికంగా ఉండే ప్రజలకు తమ రీతిలో పరీక్షలు నిర్వహించి లేనిది ఉన్నట్లుగా ఉన్నది లేనట్లుగా చూపిస్తూ ప్రజల్లో ఆందోళనలు గురి చేస్తున్నారు. ఏమాత్రం శాస్త్రీయత లేని ఈ ఉచిత శిబిరాల పట్ల ప్రభుత్వం ఓ కన్నేసి ఉంచాలని ప్రజల్లో వారు రేకెత్తిస్తున్న అలజడి రూపుమాపేందుకు ప్రభుత్వ దావకానాల్లో ప్రాథమిక పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో అవగాహన శిబిరాలు ఏర్పాటు చేసి ఈ ఉచితలపట్ల మోసాలకు గురికాకుండా ఉండేందుకు పేద ప్రజలకు వైద్యం పట్ల అవగాహన పెంచాలని మోసపోయిన ఉచిత పరీక్షలు చేయించుకున్న బాధితులు వాపోతున్నారు.

ఫీజులు తక్కువే మందులకు ఎక్కువ

వరంగల్ నగరంలో పేరు మోసిన వైద్యులు సైతం అతి తక్కువ ఫీజుకే వైద్యం చేస్తున్నట్లు ప్రజల్లో చాలా పబ్లిసిటీ పెంచుకొని 100 రూపాయలకే ఇంజక్షన్లు వేస్తున్నట్లు 50 రూపాయలకే వైద్యం చేస్తున్నట్లు చెప్పుకుంటున్నప్పటికీ వారిచ్చే మందులు ఫార్మసీపరంగా పరీక్షిస్తే ఒకే మందు వారు అధిక ధరకు సంబంధించింది రాస్తున్నారు. కానీ అదే ఆయింట్మెంట్ అదే మందు అదే విలువలు గలది 20 శాతం ధరలకే దొరుకుతుంది. తక్కువ ధరలకు వైద్యం చేస్తున్న వైద్యులు రాసేటువంటి మందులు ఒక ఆయింట్మెంట్ ఎనిమిది వందలు చెప్పి కొంత డిస్కౌంట్ ఇస్తున్నట్లు 600 తీసుకుంటున్నారు. అదే మందు ఇంకొక కంపెనీకి చెందినది 120 రూపాయల నుంచి 140 రూపాయలకే బయట దొరుకుతుంది. ఇలాంటి సంఘటనలు అనునిత్యం జరుగుతూనే ఉన్నాయి.

ఉచితాలు అంటే ఆశ తో మోసాలకు గురి కావద్దు

పేద రోగులను వారి సెంటిమెంట్ ఆసరా చేసుకొని ఉచితంగా అయితే వస్తారని ఉచిత పరీక్షలు వైద్యం అందించిన తర్వాత తమ దవాఖానాలకు పిలిపించుకొని ఖరీదైన వైద్యం సూచిస్తూ మీకు డిస్కౌంట్ ఇస్తామని చికిత్స వెంటనే చేయించుకోపోతే ప్రమాదం ఏర్పడుతుందని సర్జరీ అవసరం ఉంటుందని డబ్బులు తయారు చేసుకుని వెంటనే అడ్మిట్ కావాలని దగ్గర ఉండేటువంటి ఆర్ఎంపీ వైద్యుల సహకారంతో ఈ రకమైన ఉచిత వైద్య శిబిరాలు వైద్య పరీక్షలు నిర్వహిస్తూ పేద రోగులను నిలువు దోపిడీ చేస్తున్నారు.

ఉచిత మోసాలు ఇంకెన్నాళ్లు

ఇన్ని ప్రభుత్వ దవాఖానాలు ఇంత ప్రభుత్వ యంత్రాంగం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పట్టణ ఆరోగ్య కేంద్రాలు బస్తీ దవాఖానాలు జిల్లా పెద్ద ఆసుపత్రులు కార్పొరేట్ దవాఖానాలు ఈఎస్ఐ దావకానాలు ఆయుర్వేద ప్రభుత్వ దావకానాలు ప్రభుత్వ హోమియోదావకానాలు ఎన్ని ఉన్నప్పటికీ ప్రభుత్వం అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ రకమైన తప్పుడు ఉచిత పరీక్షలు ప్రజలను మోసం చేస్తూనే ఉన్నాయి. వీటి పట్ల ఎంత శాస్త్రీయత ఉన్నది అనేది విద్యావంతులైన వైద్యులు వాటిని చూసి చూడనట్లు ప్రోత్సహిస్తున్న ప్రభుత్వ యంత్రాంగం సమాలోచనలు చేసి పేద ప్రజలను ఇటువంటి ఉచితలకు బానిసలు చేయకుండా వైద్యం పట్ల ప్రభుత్వమే అవగాహన కల్పించాలని పేద రోగులు కోరుకుంటున్నారు.

# జర్నలిస్టు అక్రిడిటేషన్ 2026 ఆన్‌లైన్ ప్రక్రియలో లోపం?

**మన దునియా,ములుగు జిల్లా:మార్చి 27**




జర్నలిస్టు అక్రిడిటేషన్ కార్డులు 2026 కోసం జరుగుతున్న ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియలో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. ములుగు జిల్లా పరిధిలోని ములుగు మండలం ఆన్‌లైన్ పోర్టల్‌లో కనిపించకపోవడంతో, అక్కడి జర్నలిస్టులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను ఇప్పటికే ములుగు డిపిఆర్ఓ దృష్టికి తీసుకెళ్లినట్లు జర్నలిస్టులు తెలిపారు. కాగా, దరఖాస్తుల చివరి తేదీ ఏప్రిల్ 5గా ఉండటంతో సమస్య త్వరగా పరిష్కరించాలంటూ వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, సాంకేతిక లోపాన్ని సరిచేయాలని జర్నలిస్టులు కోరుతున్నారు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# షుగర్ ఫ్రీ స్నాక్స్ ఆరోగ్యానికి మంచిదా?




కాలం మారుతున్న కొద్దీ మనం తినే ఆహారంలో కూడా విషపూరిత అంశాలు చేరిపోతున్నాయి. మనం రోజూ తినే ఆహారమే నేడు మనిషి ఎదుర్కొంటున్న అనేక వ్యాధులకు కారణం. మొదట్లో, చెడుకు బానిసలుగా ఉన్నవారు మాత్రమే అనారోగ్యానికి గురవుతారు. అయితే ఇప్పుడు మనం తినే ఆహారంలో కాస్త మార్పు వచ్చినా గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే అవకాశాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఈ మధ్య కాలంలో షుగర్, స్థూలకాయం, క్యాన్సర్ వంటి సమస్యలు పంచదారతో కూడిన ఆహారం తీసుకోవడం వల్ల వస్తాయని చెప్పారు. అందువల్ల, చాలా మంది ప్రజలు చక్కెర ఆహారాలకు దూరంగా ఉండటం , చక్కెర లేని ఉత్పత్తులను తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని గడుపుతున్నారని అనుకుంటారు. అయితే మనం అనుకున్నట్లుగా చక్కెర రహిత ఉత్పత్తులు నిజంగా ఆరోగ్యానికి మంచివేనా? దీని గురించి నిపుణులు ఏమంటారు? పేరు సూచించినట్లుగా, చక్కెరను ఉపయోగించకుండా చక్కెర రహిత ఉత్పత్తులు తయారు చేయబడతాయి . కానీ తీపి రుచిని అందించడానికి తక్కువ కేలరీలతో ప్రత్యామ్నాయ స్వీటెనర్లను ఉపయోగిస్తారు. అస్పర్టమే సాధారణంగా అటువంటి చక్కెర రహిత ఉత్పత్తులలో ఉపయోగిస్తారు. వీటిని సాధారణంగా చూయింగ్ గమ్ , బేకింగ్ సోడాలో ఉపయోగిస్తారు. అస్పర్టమే కాకుండా, సాచరిన్ , సుక్రలోజ్ కూడా సాధారణంగా చక్కెర రహిత ఉత్పత్తులలో కనిపిస్తాయి. ఇప్పుడు మన ముందున్న ప్రశ్న ఏమిటంటే, చక్కెరను ఉపయోగించకుండా తయారు చేసే ఈ షుగర్ ఫ్రీ ఉత్పత్తుల వినియోగం నిజంగా ఆరోగ్యానికి మంచిదేనా, పోషకాహార నిపుణుడు అమిత గాద్రే ప్రకారం, చక్కెర కంటెంట్ వినియోగంతో పోలిస్తే చక్కెర లేని స్వీట్లు తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదే. ఉత్పత్తులు. కానీ షుగర్ లేదనే కారణంతో ఎక్కువగా తినడం ప్రారంభిస్తే సమస్యలు వస్తాయి. పండుగల సమయంలో తరచుగా భోజనం చేయడంలో తప్పులేదు. ప్రతిరోజూ షుగర్ ఫ్రీ ఉత్పత్తులను తీసుకోవడం ఖచ్చితంగా మంచిది కాదు. షుగర్ ఫ్రీ క్యాండీలలో కూడా మీరు జాగ్రత్తగా ఉండాలి, ఎందుకంటే వాటిలో మీ క్యాలరీలను పెంచే ఇతర పదార్థాలు ఉంటాయి. అమిత ప్రకారం, మీరు వారానికి ఒకసారి చక్కెర లేని ఉత్పత్తిని తీసుకోవచ్చు. మిఠాయిల కోసం మార్కెట్లకు వెళ్లినప్పుడు రెండు రకాల స్వీట్లు దొరుకుతాయి. ఒకదానిలో షుగర్ వాడలేదని రాసి ఉండగా, మరో దానిలో షుగర్ ఫ్రీ అని రాసి ఉంది. మంచి ఆరోగ్యం విషయంలో దేన్ని ఎంచుకోవాలి అనే విషయంలో వినియోగదారులుగా మనం అయోమయం చెందడం సర్వసాధారణం. అయితే రెంటికి ఏమైనా తేడా ఉందా? లేక వీరిద్దరూ మిఠాయిల కోవకు చెందినవారే అనే సందేహం రావడం సహజం. వారు చక్కెరను ఉపయోగించరు లేదా చక్కెర రహితంగా లేబుల్ చేయబడిన ఉత్పత్తులలో చక్కెరకు ప్రత్యామ్నాయంగా ఏ ఇతర ఉత్పత్తిని ఉపయోగించరు. కానీ ఆ మిఠాయిని తయారు చేయడానికి ఉపయోగించే ఇతర పదార్థాలు తీపి భాగం కలిగి ఉండవచ్చు. కానీ షుగర్ ఫ్రీ ఉత్పత్తులలో చక్కెర ఉండదు. బదులుగా, అస్పర్టమే, సాచరిన్ , సుక్రలోజ్ వంటి పైన పేర్కొన్న పదార్థాలు ఉపయోగించబడతాయి. వీటిలో ఏది తినాలనేది మన ఇష్టం.


## ఈ టీలు తాగితే చాలు.. బెల్లీ ఫ్యాట్ కరిగిపోవడం ఖాయం!



ప్రస్తుత రోజుల్లో స్త్రీ పురుషులు చాలామంది అధిక బరువు బెల్లీ ఫ్యాట్ సమస్యతో ఇబ్బంది పడుతున్న విషయం తెలిసిందే. వీటి కారణంగా చాలామంది వారి సొంత పనులు చేసుకోవడానికి కూడా ఇబ్బంది పడుతూ ఉంటారు.కొన్ని కొన్ని సార్లు ఈ బెల్లీ ఫ్యాట్ కారణంగా బాడీ షేమింగ్ కామెంట్స్ ని కూడా ఎదుర్కోవాల్సి వస్తూ ఉంటుంది. అయితే ఈ బెల్లీ ఫ్యాట్ ని కరిగించుకోవడం కోసం కొన్ని రకాల టీలు బాగా ఉపయోగపడతాయి అని చెబుతున్నారు. ఇంతకీ ఆ టీ లు ఏవి అన్న విషయానికి వస్తే.. బరువు తగ్గడానికి ఉపయోగించే తీలను స్లిమ్మింగ్ టీలు అని పిలుస్తారు. ఈ స్లిమ్మింగ్ టీకి దాని ప్రభావాన్ని అందించే రెండు ప్రాథమిక పదార్థాలు కెఫిన్ , పాలీఫెనాల్స్. అదనపు ట్రైగ్లిజరైడ్‌లను కరిగించే నిర్దిష్ట ఎంజైమ్‌ను ప్రేరేపించడం ద్వారా, పాలీఫెనాల్స్ భాగం శరీరంలో అధిక ట్రైగ్లిజరైడ్ ఏర్పడే ప్రమాదాన్ని తొలగిస్తుందట. అలాగే శరీరంలో కొవ్వును సైతం కరిగిస్తుందని చెబుతున్నారు. కాగా స్లిమ్మింగ్ టీ తాగడం వల్ల జీవక్రియ రేటును పెంచడంలో సహాయపడుతుందట. ఇది శరీరంలో కొవ్వును చాలా తొందరగా కరిగిస్తుందని, ఇది వినియోగించే కేలరీల పరిమాణాన్ని కూడా తగ్గిస్తుందని చెబుతున్నారు. కార్బోహైడ్రేట్లు, చక్కెరలను కొవ్వుగా మార్చకుండా శరీరాన్ని నిరోధిస్తుందట. ఇది శరీరంలో ని కొవ్వు పరిమాణాన్ని తగ్గిస్తుందని, మీరు బరువు తగ్గడానికి కొన్ని సులభమైన కార్యకలాపాలతో స్లిమ్మింగ్ టీని కూడా తాగేస్తే, సులభంగా బరువు తగ్గవచ్చని చెబుతున్నారు వైద్యులు. బయట మార్కెట్లో మనకు అనేక రకాల స్లిమ్మింగ్ టీలు అందుబాటులో ఉన్నాయి. వాటిని తాగడం వల్ల ఈజీగా మీరు అధిక బరువుతో పాటు బెల్లీ ఫ్యాట్ ని కూడా కరిగించుకోవచ్చు.

## ఈ ఫేస్ ప్యాక్ ట్రై చేస్తే చాలు.. నిముషాల్లో స్కిన్ మెరిసిపోవాల్సిందే!

చాలామంది స్త్రీ పురుషులు అందంగా కనిపించడం కోసం వేలకు వేలు డబ్బులు ఖర్చు చేస్తూ ఉంటారు. బ్యూటీ పార్లర్ల చుట్టూ తిరుగుతూ, రకరకాల బ్యూటీ ప్రోడక్టులు ఉపయోగిస్తూ ఉంటారు. ఇంకొందరు సహజంగా కనిపించే అందం కోసం ప్రయత్నిస్తూ ఉంటారు. కొందరు ఫంక్షన్ల కోసం నిమిషాల్లోనే మెరిసిపోయే స్కిన్ కావాలని కోరుకుంటూ ఉంటారు. మరి అలాంటి వాళ్ళు ఎటువంటి ఫేస్ ప్యాక్ ట్రై చేయాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. అందులో మొదటిది శనగపిండి, పసుపు ఫేస్ ప్యాక్ కూడా ఒకటి. ఈ ప్యాక్ చేయడానికి మీరు రెండు టేబుల్ స్పూన్ల శెనగపిండి, ఒక టీస్పూన్ పసుపు పొడిని కలపాలి. పేస్ట్ చేయడానికి పాలు లేదా రోజ్ వాటర్ ఉపయోగించవచ్చు. దీన్ని మీ ముఖానికి అప్లై చేసి 20 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. తర్వాత శుభ్రం చేస్తే సరిపోతుందట. మరొక రెమిడీ విషయానికి వస్తే.. బంగాళదుంప అలోవెరా, శెనగపిండి ఫేస్ ప్యాక్.. అయితే ఈ ప్యాక్ చేయడానికి బంగాళదుంప గుజ్జు, అలోవెరా జెల్ , రెండు టేబుల్ స్పూన్ల శెనగపిండిని కలపాలి. మీరు పేస్ట్ చేయడానికి నీటిని ఉపయోగించవచ్చు. ఈ ఇంక్ ఫేస్ ప్యాక్‌ని అప్లై చేసి, మీ చర్మంపై 10 నిమిషాల పాటు ఉంచి, తర్వాత శుభ్రం చేయవచ్చని చెబుతున్నారు. మరో ఫేస్ ప్యాక్ విషయానికి వస్తే.. నిమ్మకాయ టమాటో ఫేస్ ప్యాక్ తో ఇన్స్టంట్ అందాన్ని పొందవచ్చు అని చెబుతున్నారు. మరి ఈ మిశ్రమాన్ని ఎలా తయారు చేసుకోవాలి అన్న విషయానికి వస్తే.. ఈ ప్యాక్ కోసం, టొమాటో గుజ్జును తీసుకొని, ఒక టీస్పూన్ నిమ్మరసం జోడించాలి. అలా అప్లై చేసి 15 నిమిషాల పాటు అలాగే ఉంచి ఆ తర్వాత ముఖం శుభ్రం చేసుకోవాలి. మెరిసే చర్మం సొంతం కావాలి అనుకున్న వారు కాఫీ పాలు ప్యాక్ ట్రై చేస్తే చాలు. అందుకోసం ఈ రెండు పదార్థాలను 2:1 నిష్పత్తిలో కలిపి, మీ ముఖం మీద అప్లై చేయాలి. పాలలోని లక్షణాలు మీ చర్మానికి స్థితిస్థాపకతను నిర్ధారిస్తాయి. ఇది ముఖంపై ముడతలను తగ్గించడంతో పాటు, ముఖం మెరిసిపోయేలా చేయడంలో సహాయపడుతుందని చెబుతున్నారు.



## ఉద్యోగులు చేయి, మణికట్టు నొప్పితో ఎందుకు బాధపడుతున్నారు..?



నిరంతరం కంప్యూటర్ ముందు కూర్చునే వృత్తి నిపుణులు పని చేయడం సహజం. రోజులో ఎక్కువ భాగం పనికి కేటాయించడం అనేది కొంత మందిలో ఏదో ఒక అవసరం , ఆధునిక జీవనశైలి వలె దీనిని నివారించలేము అనేది కూడా వాస్తవం. చాలా మంది పని నిపుణులు పనిలో ఎక్కువ గంటలు గడపడం వంటి అనేక కారణాల వల్ల వేళ్లు, మణికట్టు, మోచేతులు , చేతుల్లో తీవ్రమైన నొప్పిని అనుభవిస్తారు. ఈ నొప్పిని తనిఖీ చేయకపోతే, ఇది దీర్ఘకాలిక చలనశీలత సమస్యలకు దారి తీస్తుంది. మీరు చేయగలిగే అనేక చేతి వ్యాయామాలు ఉన్నాయి, దీని కోసం డాక్టర్ లేదా ఫిజియోథెరపిస్ట్ మీకు మార్గనిర్దేశం చేయవచ్చు. ఆఫీసుకు వెళ్లేవారిలో చేయి నొప్పికి ఆరు సాధారణ కారణాల గురించి తెలుసుకుందాం. కంప్యూటర్‌ను ఉపయోగిస్తున్నప్పుడు టైపింగ్, మౌస్ ఉపయోగించడం, చేతిని నిరంతరం ఎత్తడం వంటి పునరావృత కదలికలు తరచుగా జరుగుతాయి, ఇది కండరాలు, స్నాయువులు , నరాలలో మంట , మైక్రోట్రామాకు దారితీస్తుంది. ఇది సాధారణంగా మణికట్టు, మోచేతులు , భుజాలను ప్రభావితం చేస్తుంది. కీబోర్డ్ , మౌస్ ఎక్కువసేపు ఉపయోగించడం వల్ల తరచుగా చేతులు , మణికట్టులో నొప్పి వస్తుంది. కొన్నిసార్లు తప్పు టైపింగ్ టెక్నిక్ లేదా గ్రిప్ ఉపయోగించే అవకాశాలు ఉన్నాయి. ఇందుకోసం మధ్యమధ్యలో చిన్నపాటి విరామాలు తీసుకోవడం, చేతులు, చేతులు, భుజాలను సాగదీయడం వంటి సాధారణ వ్యాయామాలు చేయవచ్చు. మీ కుర్చీ చాలా ఎత్తుగా లేదా చాలా తక్కువగా ఉంటే లేదా మీ డెస్క్ , మానిటర్ సరిగ్గా సర్దుబాటు చేయకపోతే, అది మీ మెడ, భుజాలు , చేతుల్లో ఒత్తిడిని కలిగిస్తుంది . ఈ నొప్పి మీ మణికట్టును ప్రభావితం చేసే కార్పల్ టన్నెల్ సింద్రోమ్ , స్నాయువుల వాపు వంటి టెండినిటిస్ వంటి సమస్యలను కలిగిస్తుంది. మీకు సరిపోయేలా కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడం ఈ సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. మీరు విరామం లేకుండా చాలా గంటలు పని చేస్తున్నారని గమనించండి. వ్యాయామం లేకపోవడం లేదా శారీరక శ్రమ లేకపోవడంతో పాటు పెరిగిన పని , ఒత్తిడి తీవ్రమైన నొప్పికి దారి తీస్తుంది. టెన్నిస్ ఎల్బో లేదా గోల్ఫర్స్ ఎల్బో వంటి టెండినిటిస్ (కండరాల వాపు) వంటి పరిస్థితులను నిర్ధారించడానికి మీ వైద్యుడికి వైద్య పరీక్ష సహాయపడుతుంది , ఇవి మోచేయిని ప్రభావితం చేసే సాధారణ సమస్యలు. ముఖ్యంగా పునరావృత కార్యకలాపాలు చేసే వ్యక్తులలో ఈ నొప్పులు సర్వసాధారణం. అలాంటి నొప్పి లేదా అసౌకర్యం ఉంటే, వైద్యుడిని చూడటం మంచిది. ఒక వ్యక్తి పేలవమైన , నిష్క్రియాత్మక జీవనశైలిని నడిపించినప్పుడు , శారీరక శ్రమలకు తక్కువ సమయం ఇచ్చినప్పుడు, వారు కండరాల నొప్పి సమస్యను అభివృద్ధి చేయవచ్చు. అదనంగా, ధూమపానం లేదా ఊబకాయం , మునుపటి గాయాలు లేదా మధుమేహం , ఆర్థరైటిస్ వంటి సమస్యలను కలిగి ఉన్న వ్యక్తులు చేతులు , చేతుల్లో నొప్పిని కలిగి ఉంటారు. దీని కోసం, క్రమం తప్పకుండా స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయండి , మీ పని స్థలాన్ని మీకు సౌకర్యవంతంగా ఉంచండి. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు కూడా చేయించుకోండి.

## తిప్పతీగ ఆకు తింటే తిప్పలన్నీ మాయం..



తిప్పతీగ ఆయుర్వేదంలో చాలా పురాతనమైన ఔషధ మొక్క. దీని ఆకులు, కాండం రెండూ అనేక ఆరోగ్య సమస్యలకు మంచి ఔషధంగా పనిచేస్తాయి. ఈ మొక్కలో పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి.ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అనేక వ్యాధులను తగ్గించడంలో సహాయపడుతుంది. 1. ఎముకలు: తిప్ప తీగను ప్రధానంగా ఎముకల బలహీనత, విరుగుడు గాయాలు (ఫ్రాక్చర్) సందర్భాలలో ఉపయోగిస్తారు. ఇది ఎముక కణాలను పునరుత్పత్తి చేస్తుంది. విరిగిన ఎముకలు మళ్లీ త్వరగా కుదించడానికి సహాయపడుతుంది. ఇందులో కాల్షియం, ఫాస్పరస్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇది ఎముకల కండరాలను బలపరుస్తుంది. 2. జీర్ణక్రియ: తిప్ప తీగ ఆకులను జీర్ణ సమస్యలకు ఆయుర్వేద వైద్యంలో విరివిగా ఉపయోగిస్తారు. ఇది అజీర్ణం, గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తుంది. ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తాయి. తిప్ప తీగ ఆకుల ముద్దను తింటే జీర్ణక్రియ మెరుగు పడుతుంది. 3. బరువు తగ్గడం: బచ్చలి కూరను బరువు తగ్గించే ప్రక్రియలో కూడా ఉపయోగిస్తారు. ఈ మొక్కలో ఉండే కాంపౌండ్స్ కొవ్వును కరిగించి శరీరంలో కొవ్వు నిల్వలను తగ్గిస్తాయి. ఇది శరీరంలో జీవక్రియను పెంచుతుంది. తద్వారా క్యాలరీలు తక్కువగా ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఇది సహాయపడుతుంది. 4. చక్కెర నియంత్రణ: తిప్పతీగ ఆకులు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. మధుమేహం ఉన్నవారికి ఇది ప్రధానంగా ఉపయోగపడుతుంది. ఈ మొక్కలోని రసాయనాలు ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి. రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను స్థిరంగా ఉంచుతాయి. అందువలన, ఇది మధుమేహం ప్రభావాన్ని తగ్గిస్తుంది. 5. కీళ్లనొప్పులు: తిప్ప తీగలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కీళ్ల నొప్పులను తగ్గిస్తాయి. కీళ్లనొప్పులు వంటి వ్యాధుల నివారణలో ఈ మొక్కను ఉపయోగించడం వల్ల శరీరంలోని కీళ్లలో మంట మరియు నొప్పులు తగ్గుతాయి. జాయింట్ సెన్సిటివిటీని తగ్గించడం ద్వారా జాయింట్ ఫ్లెక్సిబిలిటీని మెరుగుపరుస్తుంది. 6. చర్మ సమస్యలు: తిప్ప తీగ ఆకులు చర్మ సమస్యలకు ఉపయోగపడతాయి. ఇందులోని క్రిమినా శక లక్షణాలు కోతలు, కాలిన గాయాలు, చర్మ ఇన్ఫెక్షన్ల వంటి చర్మ సమస్యలను నివారిస్తాయి. ఆకును రసాన్ని తీసుకుని చర్మానికి రాసుకుంటే చర్మంపై జిడ్డు, మొటిమలు తగ్గుతాయి.

## అందం కోసం విలువైన రహస్యం పటిక

పటిక అనేది బహుముఖ సహజ నివారణ. పటికను మీరు సాధారణంగా కొన్ని షాపుల్లో చూసే ఉంటారు. ఈ పటికలో క్రిమి సంహారక గుణాలు కలిగి ఉండడంతో, గాయాలైనప్పుడు రక్తం కారిపోకుండా పటిక కాపాడగలదు. ఇందులోని పొటాషియం, అల్యూమినియం, సల్ఫేట్ అనే రసాయన పదార్థాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరిస్తాయి. ఇది జుట్టును శుభ్రపరచడంలో, శరీరంపై ముడుతలకు చికిత్స చేయడంలో, చెమటను నియంత్రించడంలో, చిగుళ్ల రక్తస్రావం నుండి ఉపశమనం పొందడంలో ఇంకా మూత్ర ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడంలో సహాయపడుతుంది. పటికను దంతాలను శుభ్రపరచడానికి మరియు చిగుళ్ళను బలోపేతం చేయడానికి ఉపయోగిస్తారు. ఇది పంటి నొప్పిని కూడా తగ్గిస్తుంది. పటికను దంతాలను శుభ్రపరచడానికి, చిగుళ్ళను బలోపేతం చేయడానికి ఉపయోగిస్తారు. ఇది పంటి నొప్పిని కూడా తగ్గిస్తుంది. పటికలో యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. ఇది చర్మంపై ఇన్ఫెక్షన్లను నివారిస్తుంది. పటిక నీటితో జుట్టు కడగడం వల్ల తలపై ఉన్న జుట్టులో ఉండే మురికి, పేలు వంటి తొలిగిపోతాయి. పటికను రాత్రంతా నీటిలో నానబెట్టి, ఉదయం మీ జుట్టును కడగాలి. యూరిన్ ఇన్ఫెక్షన్ నుండి ఉపశమనం కలిగించేందుకు ప్రైవేట్ పార్ట్ లను శుభ్రం చేయడానికి పటిక నీరు ఉపయోగపడుతుంది.



పటిక పొడి శరీరంలో వాపు, నొప్పిని తగ్గించడంలో ఉపయోగపడుతుంది. ప్రభావిత ప్రాంతంపై దీన్ని పూయడం మంచిది. పటిక నీటిని ముఖానికి పట్టించడం వల్ల ముడతలు తగ్గుతాయి. రెగ్యులర్ గా ఉపయోగించడం వల్ల చర్మం బిగుతుగా, కాంతివంతంగా మారుతుంది. పటిక చెమట వాసనను తగ్గించడంలో సహాయపడుతుంది. పటిక నీటితో స్నానం చేయడం వల్ల చెమట సమస్య తగ్గుతుంది. పటిక నీటితో పుక్కిలించడం చిగుళ్ల నుండి రక్తస్రావం నుండి ఉపశమనం కలిగిస్తుంది. నోటి దుర్వాసనను కూడా తగ్గిస్తుంది.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# చిన్నస్వామిలో ఐపీఎల్ సందడి.. నెట్స్‌లో చెమటోడ్చిన ఆర్సీబీ, సన్‌రైజర్స్ క్రికెటర్లు..!




దాదాపు పది నెలలకు పైగా క్రికెట్ మ్యాచ్‌లకు దూరమైన చిన్నస్వామి స్టేడియంలో ఐపీఎల్ సందడి నెలకొంది. రేపటితో టోర్నీ షురూ కానున్నందున రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(=జదీ), సన్‌రైజర్స్ హైదరాబాద్ ) ఆటగాళ్లు మైదానంలోకి దిగారు. ఆరంభ పోరులో విజయమే లక్ష్యంగా ఇరుజట్ల క్రికెటర్లు శుక్రవారం నెట్స్‌లో తీవ్రంగా సాధన చేశారు. నిరుడు జూన్ 4న తొక్కిసలాటల ఘటనతో క్రికెట్ మ్యాచ్‌లకు నోచుకోని చిన్నస్వామి స్టేడియానికి పూర్వవైభవం వచ్చింది. కర్నాటక క్రికెట్ సంఘం అధ్యక్షుడిగా ఎంపికవ్వడమే ఆలస్యం మ్యాచ్‌ల నిర్వహణకు నెలకొన్న అడ్డంకులపై దృష్టి సారించిన వెంకటేశ్ ప్రసాద్ అనుకున్నది సాధించాడు. ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకోవడం, ఏకసభ్య కమిషన్ సూచన మేరకు స్టేడియంలో అవసరమైన నిర్మాణాత్మక మార్పులు చేయడం ద్వారా ఐపీఎల్ సందడికి చిన్నస్వామి సిద్ధమైంది.ఆరంభ మ్యాచ్‌లోనే డిఫెండింగ్ ఛాంపియన్ ఆర్సీబీని రికార్డ్ బ్రేకర్ సన్‌రైజర్స్ హైదరాబాద్ ఢీకొడుతోంది. శనివారం రాత్రి 7:30 గంటలకు మ్యాచ్ జరుగనుంది. అందుకని మ్యాచ్ సన్నద్ధతలో భాగంగా శుక్రవారం ఆర్సీబీ, ఆరెంజ్ ఆర్మీ ఆటగాళ్లు నెట్స్‌లో తీవ్రంగా శ్రమించారు. బ్యాటర్లు భారీ షాట్లు ప్రాక్టీస్‌తో చెమటోడ్చగా.. బౌలర్లు వికెట్టే లక్ష్యంగా బంతులు సంధించారు. అనంతరం ఫీల్డింగ్ చేస్తూ తొక్కిసలాటతో మసకబారిన చిన్నస్వామికి మునపటి కళను తీసుకొచ్చారు.విరాట్ కోహ్లీ, రజత్ పాటిదార్, జాకబ్ బెథెల్‌లు బ్యాటింగ్ సాధనతో బిజీగా గడపగా.. ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ హెన్రిచ్ క్లాసెన్, అనికేత్ వర్మ పెద్ద షాట్లతో మేము సిద్ధమని చాటారు. విజయంతో టోర్నీని ఆరంభించాలనే కసితో ఉన్న రెండు జట్లలో బోణీ కొట్టేది ఎవరనేది ఉత్కంఠ రేపుతోంది.

# ముంబై ఇండియన్స్‌పై రోహిత్ శర్మ హ్యాట్రిక్.. లిస్ట్‌లో ఎవరెవరు ఉన్నారంటే..!

ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో విజయవంతమైన సారథుల్లో ఒకడైన రోహిత్ శర్మ (=శీస్టఙ్ రాష్ట్ఘుతీమ్ఘు) అలవోకగా సిక్సర్లు కొడుతాడని తెలుసు. బౌలర్లను వణికిస్తూ తనమార్క్ ఫుల్‌షాట్లతో అలరించే హిట్‌మ్యాన్‌కు ఐపీఎల్‌లో అరుదైన రికార్డుంది. బ్యాటుతో విధ్వంసం సృష్టించే రోహిత్.. బంతితోనూ రాణించి హ్యాట్రిక్ తీశాడు. అది కూడా ముంబై ఇండియన్స్(వీబఎమ్ఘుఱ ×అఎఖుఅం)పైన. ఐపీఎల్ చరిత్రలో అమిత్ మిశ్రా (ూాఎఊ వీఱంస్త్రతీఘు) మూడు సార్లు ఈ ఫీట్‌తో రికార్డు నెలకొల్పాడు. ఈ మెగా ఈవెంట్‌లో ఇప్పటివరకూ వరుసగా మూడు వికెట్లు తీసిన బౌలర్లు ఎవరంటే..? ఐపీఎల్ కొత్త సీజన్ వస్తుందంటే చాలు రికార్డుల గురించిన చర్చ జరుగుతుంది. అత్యధిక పరుగులు, ఎక్కువ వికెట్లు.. రికార్డు బ్రేకర్స్ ఎవరు? వంటివి ఓసారి గుర్తు చేసుకుంటారంతా. హ్యాట్రిక్ తీసిన బౌలర్ల పేర్లు కూడా తెరమీదకు వస్తుంటాయి. వీరిలో అమిత్ మిశ్రా(ూాఎఊ వీఱంస్త్రతీఘు) రికార్డు స్థాయిలో మూడుసార్లు హ్యాట్రిక్ తీశాడు. ఆరంభ సీజన్‌లోనే దక్కన్ చార్జర్స్‌పై వరుసగా మూడు వికెట్లు తీసిన ఈ లెగ్ స్పిన్నర్.. 2011లో కింగ్స్ లెవన్ పంజాబ్‌పై, 2013లో పుణే వారియర్స్‌పై హ్యాట్రిక్ నమోదు చేశాడు.భారత మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ రెండుసార్లు హ్యాట్రిక్‌తో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. రోహిత్ శర్మ 2009లో ముంబై ఇండియన్స్‌పై హ్యాట్రిక్ తీశాడు. వరుస బంతుల్లో అభిషేక్ నాయర్, హర్భజన్ సింగ్‌లను బౌల్డ్ చేసి.. జేపీ డుమినీని క్యాచ్ ఔట్ ద్వార వెనక్కి పంపి మూడో వికెట్ సాధించాడు.

ఐపీఎల్ హ్యాట్రిక్ వీరుల జాబితా

అమిత్ మిశ్రా -- 2008(జం దక్కన్ ఛార్జర్స్), 2011(పంజాబ్ కింగ్స్), 2013 ( పుణే వారియర్స్)

యువరాజ్ సింగ్ -- 2009( ఆర్సీబీ), 2009(దక్కన్ ఛార్జర్స్)

లక్ష్మీపతి బాలాజీ -- 2008 ( పంజాబ్ కింగ్స్)

ముఖాయ ఎన్తిని -- 2008 ( కోల్‌కతా నైట్ రైడర్స్)

రోహిత్ శర్మ -- 2009 ( ముంబై ఇండియన్స్)

హర్భజన్ సింగ్ -- 2009 ( దక్కన్ ఛార్జర్స్)

ప్రవీణ్ కుమార్ -- 2010 ( రాజస్థాన్ రాయల్స్)

అజిత్ చండీలా -- 2012 ( పుణే వారియర్స్)

ప్రవీణ్ తాంబే -- 2014 ( కోల్‌కతా నైట్ రైడర్స్)

షేన్ వాట్సన్ -- 2014 ( సన్‌రైజర్స్ హైదరాబాద్)

అక్షర్ పటేల్ -- 2016 ( గుజరాత్ లయన్స్)

ఆండ్రూ టై -- 2017 ( రైజింగ్ పుణే సూపర్ జెయింట్స్)

జయదేవ్ ఉనాద్కాత్ -- 2017 ( సన్‌రైజర్స్ హైదరాబాద్)

సామ్ కరన్ -- 2019 ( ఢిల్లీ క్యాపిటల్స్)

శ్రేయాస్ గోపాల్ –2019 ( ఆర్సీబీ)

హర్షల్ పటేల్ -- 2022 (ముంబై ఇండియన్స్)

యజ్వేంద్ర చాహల్ -- 2022 ( కోల్‌కతా నైట్ రైడర్స్), 2025 (చెన్నై సూపర్ కింగ్స్)

రషీద్ ఖాన్ -- 2023 ( కోల్‌కతా నైట్ రైడర్స్)



# ధనాధన్ దంచుడే..




నేటి నుంచి ఐపీఎల్

హైదరాబాద్, బెంగళూరు మధ్య తొలి పోరు

బెంగళూరు: అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న క్రికెట్ పండుగ రానే వచ్చింది. మండు వేసవిలో ఇంటిల్లిపాదిని అలరించేందుకు అన్ని హంగులతో ఐపీఎల్ ముస్తాబైంది. సొంతగడ్డపై ప్రతిష్టాత్మక టీ20 ప్రపంచకప్ విజయాన్ని ఆస్వాదిస్తూనే ఐపీఎల్ మజాను పొందేందుకు ఫ్యాన్స్ ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. 18 సీజన్లు విజయవంతంగా పూర్తి చేసుకుని 19వ సీజన్‌లోకి అడుగుపెడుతున్న ఐపీఎల్..ఈసారి మరింత జోష్‌ను అందించడం ఖాయంగా కనిపిస్తున్నది. పొట్టి ప్రపంచకప్‌తో కోట్లాది మంది అభిమానుల కల నెరవేరిన వేళ ఐపీఎల్ రెట్టింపు క్రేజ్‌తో దుమ్మురేపే అవకాశముంది. శనివారం చిన్నస్వామి స్టేడియం వేదికగా డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ), సన్‌రైజర్స్ హైదరాబాద్(ఎస్‌ఆర్‌హెచ్) జట్ల మధ్య పోరుతో ఐపీఎల్‌కు అధికారికంగా తెరలేవనుంది. గతానికి భిన్నంగా ఈసారి ఎలాంటి ఆరంభ వేడుకలు లేకుండానే ఐపీఎల్ సాదాసీదాగా మొదలుకానుంది.Geographic Referencవ గతేడాది తొక్కిసలాటలో మరణించిన 11 మందికి నివాళిగా ఈసారి ప్రారంభ కార్యక్రమాన్ని మినహాయించారు. వారికి మద్దతుగా నిలిచేందుకు స్టేడియంలో 11 సీట్లను మృతుల కుటుంబాలకు కేటాయించారు. దీనికి తోడు మ్యాచ్ రోజు ఆర్‌సీబీ ప్లేయర్లంతా 11 నంబర్ జెర్సీ ధరించి ప్రాక్టీస్‌లో పాల్గొననున్నారు. 18 ఏండ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ నిరుడు ఐపీఎల్ టైటిల్‌ను ముద్దాడిన ఆర్‌సీబీ మరోమారు అదే ఫీట్‌ను పునరావృతం చేయాలని చూస్తున్నది. పరుగుల వరద పారే అవకాశమున్న చిన్నస్వామిలో సన్‌రైజర్స్‌ను తొలి పోరులో ఎలా ఎదుర్కొవాలనే దానిపై దృష్టి పెట్టింది. స్టార్ బౌలర్ల గైర్హాజరీలో ఇరు జట్లు ఒకింత బలహీనంగా కనిపిస్తున్నా.. బ్యాటింగ్ పరంగా చాలా బలంగా ఉన్నాయి. చిన్నస్వామి ఫ్లాట్ వికెట్‌పై ఈసారి 300 మార్క్ టచ్ అవుతుందా అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఓవైపు ఇషాన్ కిషన్, అభిషేక్‌శర్మ, హెడ్, క్లాసెన్‌తో హైదరాబాద్ దుర్భేద్యంగా కనిపిస్తుంటే..కోహ్లీ, డేవిడ్, సాల్ట్, బెతెల్, రజత్, షెఫర్డ్‌తో ఆర్‌సీబీ అంతే పటిష్టంగా ఉంది.

# ఆర్సీబీ మరో స్ట్రోక్.. ఫిట్‌నెస్ టెస్టులో విఫలమైన స్టార్ పేసర్..!

ఐపీఎల్ ఆరంభానికి ముందే పలు ఫ్రాంచైజీలకు వరుసగా షాక్‌లు తగులుతున్నాయి. పలు జట్లకు చెందిన కీలక ఆటగాళ్లు గాయాలతో టోర్నీ నుంచి వైదొలిగారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (=జదీ)కు సైతం అదే పరిస్థితి ఎదుర్కొంటోంది. ప్రధాన పేసర్ జోష్ హేజిల్‌వుడ్ కొన్ని మ్యాచ్‌లకు దూరం కానుండగా.. మరో విదేశీ పేసర్ సైతం ఐపీఎల్ ఆడడంపై సందేహాలు నెలకొన్నాయి. శ్రీలంక ఆటగాడు నువాన్ తుషార (చీబఖ్ఘుఅ ఎబంస్త్రుఘుతీఘు)కు ఆ దేశ బోర్డు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్(చీూజ) ఇవ్వకపోవడమే అందుకు కారణం.పంతొమ్మిదో సీజన్‌లో ఆర్సీబీని పేసర్ల కొరత వెంటాడుతోంది. గాయం నుంచి కోలుకుంటున్న ప్రధాన పేసర్ జోష్ హేజిల్‌వుడ్ కొన్ని మ్యాచ్‌లకు దూరం కానుండగా.. కేసులో ఇరుక్కున్న యశ్ దయాల్‌పై ఫ్రాంచైజీ వేటు వేసింది. ఈ పరిస్థితుల్లో మరో పేసర్ నువాన్ తుషార మెగా టోర్నీలో ఆడడంపై ఇంకా స్పష్టత రాలేదు. శ్రీలంక బోర్డు అతడికి ఇంకా నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వలేదు. దాంతో, తుషార ఈ సీజన్‌కు అందుబాటులో ఉండడంపై సందేహాలు నెలకొన్నాయి. ఫిట్‌నెస్ నిరూపించుకున్నాకేశ్రీలంక క్రికెట్ బోర్డు ఇటీవల ఫిట్‌నెస్ ప్రమాణాల విషయంలో కొత్త నిబంధనలు ప్రవేశపెట్టింది. ఎవరైనా సరే ఫిట్‌నెస్ నిరూపించుకున్నాకే విదేశీ లీగ్స్, ద్వైపాక్షిక సిరీస్‌లో ఆడేందుకు అనుమతి లభిస్తుంది. తుషార విషయానికొస్తే ఈమధ్య గాయపడలేదు. బౌలింగ్ చేసేందుకు అతడు సిద్ధంగా ఉన్నాడు. కానీ, లంక బోర్డు నిర్దేశించిన ఫిట్‌నెస్ ప్రమాణాలను అందుకోవడంలో మనోడు విఫలమయ్యాడు. దాంతో, అతడికి ఐపీఎల్‌లో ఆడేందుకు అవసరమైన ఎన్‌ఓసీ రాలేదు.అయితే.. శ్రీలంక ఆటగాళ్లు దుష్మంత్ చమీర, దసున్ శనక, పథుమ్ నిశాంక, కమిందు మెండిస్‌లకు ఎన్‌ఓసీ లభించింది. బోర్డు నుంచి అనుమతి రావడంతో వీరు ఐపీఎల్ ఆడేందుకు సిద్ధమవుతున్నారు. మార్చి 28న చిన్నస్వామి స్టేడియంలో ఆరంభ మ్యాచ్‌తో వేసవి క్రీడా వినోదం మొదలవ్వనుంది. తొలి పోరులో ఆర్సీబీ, సన్‌రైజర్స్ హైదరాబాద్ ఢీ కొట్టనున్నాయి



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# ప్రతి చిన్న విషయానికీ 'సారీ' చెప్పే అలవాటును మహిళలు ఇకనైనా ఆపాలి: సమంత

హీరోయిన్ సమంత రూత్ ప్రభు సినీ పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లపై మరోసారి తన గళాన్ని బలంగా వినిపించారు. గుర్తింపు పొందాలన్నా, తమను తాము నిరూపించుకోవాలన్నా మహిళలు ప్రతిదానికీ రెట్టింపు కష్టపడాల్సి వస్తోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. 'ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా' నిర్వహించిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న సమంత.. మహిళల స్థితిగతులపై తన అభిప్రాయాలను నిర్మొహమాటంగా పంచుకున్నారు. ఆమె వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి.సమాజంలో ఇతరుల సౌకర్యం కోసం మహిళలు తమ అభిప్రాయాలను, షెడ్యూళ్లను, చివరికి తమ ఆశయాలను కూడా త్యాగం చేయడం ఒక సాధారణ విషయంగా మారిపోయిందని సమంత పేర్కొన్నారు. తమ వ్యక్తిత్వాన్ని పక్కనపెట్టి ఇతరుల కోసం జీవించడం, వెనక్కి తగ్గడం మహిళలకు అలవాటైపోయిందని అన్నారు. ఈ త్యాగాలను చాలాసార్లు వారే గుర్తించలేని స్థితిలో ఉంటారని ఆమె అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా మహిళలకు ఆమె ఒక ముఖ్యమైన పిలుపునిచ్చారు. పురుషులతో పోలిస్తే మహిళలు ఎక్కువగా క్షమాపణలు చెబుతుంటారని, ప్రతి చిన్న విషయానికీ 'సారీ' చెప్పే అలవాటును ఇకనైనా ఆపాలని సూచించారు. "మనం మన స్థానాన్ని అర్హతతోనే సంపాదించుకున్నాం. కాబట్టి ఎవరైనా ప్రశంసించినప్పుడు దాన్ని గర్వంగా స్వీకరించాలి" అని సమంత అన్నారు. సినిమాల విషయంలో సామ్ మాట్లాడుతూ.. ఒక చిత్రాన్ని 'ఫీమేల్ లీడ్' సినిమా అని ప్రత్యేకంగా ట్యాగ్ చేయాల్సిన అవసరం లేని రోజు రావాలని ఆకాంక్షించారు. మహిళా పాత్రలు కేవలం హీరోకు సహాయపడేవిగా కాకుండా, స్వతంత్రంగా నిలబడేలా శక్తిమంతంగా ఉండాలని స్పష్టం చేశారు. అలాగే షూటింగ్ సెట్స్‌లో మహిళల భద్రత అనేది ఒక చర్చనీయాంశంగా కాకుండా పరిశ్రమలో ఒక ప్రాథమిక ప్రమాణంగా మారాలని ఆమె పేర్కొన్నారు. ప్రతి నటి సెట్‌లో పూర్తి భద్రతా భావంతో పనిచేసే వాతావరణం ఉండాలని సమంత కోరారు.



## 'ధురంధర్ 2' వసూళ్ల సునామీ.. వారంలోనే రూ.1000 కోట్ల క్లబ్‌లోకి!

బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ నటించిన 'ధురంధర్ 2' చిత్రం బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టిస్తోంది. విడుదలైన కేవలం ఏడు రోజుల్లోనే ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ. 1000 కోట్ల గ్రాస్ వసూళ్ల మార్కును దాటింది. భారత్‌తో పాటు ఓవర్సీస్‌లోనూ అద్భుతమైన కలెక్షన్లతో దూసుకుపోతూ, అతి వేగంగా ఈ ఘనత సాధించిన చిత్రాల్లో ఒకటిగా నిలిచింది.ఈ సినిమా ప్రయాణం ఈ నెల 18న పెయిడ్ ప్రివ్యూలతో ప్రారంభమైంది. ప్రివ్యూల ద్వారానే దేశవ్యాప్తంగా రూ. 43 కోట్ల నెట్ వసూలు చేసి సంచనాలకు తెరలేపింది. ఇక తొలి రోజు (ఋఎ 1) ఏకంగా రూ. 102.55 కోట్లు రాబట్టి బాక్సాఫీస్ వద్ద తన ఆధిపత్యాన్ని చాటింది. రెండో రోజు శుక్రవారం నాడు స్వల్పంగా తగ్గి రూ. 80.72 కోట్లు వసూలు చేసినా, వారాంతంలో మళ్లీ పుంజుకుంది. శనివారం రూ. 113 కోట్లు, ఆదివారం రూ. 114.85 కోట్లతో అసాధారణ వృద్ధిని నమోదు చేసింది. దీంతో తొలి వారాంతానికే భారత్‌లో నెట్ కలెక్షన్లు రూ. 411 కోట్లు దాటాయి.వారపు రోజుల్లోనూ 'ధురంధర్' జోరు తగ్గలేదు. సోమవారం రూ. 65 కోట్లు, మంగళవారం రూ. 56.60 కోట్లు, ఏడో రోజైన బుధవారం రూ. 48.25 కోట్లు సాధించి స్థిరమైన వసూళ్లను కొనసాగించింది. మొత్తం ఏడు రోజులకు గాను భారత్‌లో ఈ చిత్రం రూ. 623.97 కోట్ల నెట్ కలెక్షన్లు (రూ. 745.23 కోట్ల గ్రాస్) సాధించింది.విదేశాల్లోనూ ఈ సినిమాకు ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు. ఓవర్సీస్ మార్కెట్‌లో ఏడు రోజుల్లో రూ. 261.92 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. దీంతో సినిమా మొత్తం వరల్డ్‌వైడ్ గ్రాస్ కలెక్షన్ రూ. 1,007.15 కోట్లకు చేరింది. పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతున్న ఈ చిత్రం, రాబోయే రోజుల్లో ఇంకెన్ని రికార్డులు సృష్టిస్తుందోనని ట్రేడ్ వర్గాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి.





# పెళ్లిపై నాకు మంచి అభిప్రాయం లేదు: సాయిపల్లవి

టాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేక ఇమేజ్‌ను సంపాదించుకున్న సాయిపల్లవి... పెళ్లి గురించి, తన వ్యక్తిగత భావోద్వేగాల గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తనకు పెళ్లిపై పెద్దగా మంచి అభిప్రాయం లేదని ఆమె తెలిపింది. పెళ్లైన వారు కూడా పెళ్లి చేసుకోవద్దని తనకు సలహా ఇస్తున్నారని చెప్పింది. అందుకే తనకు పెళ్లి చేసుకోవాలనే ఆలోచన లేదని తెలిపింది. ఒంటరిగానే తాను చాలా ప్రశాంతంగా ఉన్నానని, ప్రస్తుతం తన దృష్టంతా సినిమాలపైనే ఉందని స్పష్టం చేసింది. అయితే, అర్ధరాత్రి పూట ఏమీ తినకుండా ఏడుస్తూ కూర్చునే అలవాటు ఉందని తెలిపింది. ఆ సమయంలో కేవలం తన తల్లి మాత్రమే తనకు తోడుగా ఉంటుందని చెబుతూ ఆమె ఎమోషనల్ అయ్యారు. దీంతో, బయటకు ఎంతో నవ్వుతూ కనిపించే సాయి పల్లవి మనసులో ఇంతటి సున్నితత్వం, ఏదో తెలియని బాధ ఉన్నాయా? అని నెటిజన్లు చర్చించుకుంటున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2O23/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com